తీన్మార్
తెలుగు దినపత్రిక

## సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు వరమా ? శాపమా ?

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం పారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. బ్యాటరీ తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో 5 బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయా ప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథియమ్ అయినా ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికి తీయాలంటే ప్రకృతి, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికి తీయడానికి ప్రయత్నిస్తే 'జోషి మఠ్' లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూ ఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బన ఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభనష్టాలను బేరీజు వేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలీవియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనుల శాఖ అంచనా వేసినట్టు జమ్మూకాశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా.. అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏ మేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురు నిల్వలను కనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్ పాట్ కొట్టినట్టే భారతదేశ పరిస్థితి ఉండబోతున్నదనే వాదనా ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్ద ఎత్తున సహజ నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్ని చూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా, సరైన ప్రణాళికలు లేకుండా మరికొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేక రంగాల్లో వెనకబాటుకు గురయ్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, రువాండా లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కనుగొన్నారు. వీటి వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో వీటికి భిన్నమైన ఉదాహరణలు సైతం మనకు కనిపిస్తాయి. సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. అక్కడ ఇతర రంగాలు అభివృద్ధి చెందకపోవడం, అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ 'ఆయిల్' రంగం వైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తి స్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యుఎఇ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్ లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నా యి.ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది.

## పొనుగోడు నాయి బ్రాహ్మణులు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

గరిడేపల్లి, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): పొనుగోడు గ్రామ నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మిడిసిన మెట్ల కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గా మిడిసిన మెట్ల, వీరప్రసాద్ మిడిసిన మెట్ల సైదులు, ప్రధాన కార్యదర్శి గా పిల్లుట్ల తిరుపతయ్య, కోశాధికారి గా మిడిసిన మెట్ల నాగరాజు, కార్యదర్శి మిడిసిన మెట్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గా సన్నాయిల నరసయ్య, మిడిసిన మెట్ల సాయి, దేవులపల్లి లక్ష్మయ్య, నాగేల్లి సైదులు, దేవులపల్లి వెంకటేశ్వర్లును, కుల పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు సభ్యులు మాట్లాడుతూ మా నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు యొక్క సంక్షేమం కొరకు అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మిడిసిన మెట్ల శ్రీనివాస్, భద్రయ్య, అప్పయ్య, పిచ్చయ్య, వీరయ్య ,మిడిసిన మెట్ల అప్పయ్య,



వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కేశవ్, వీరయ్య, వేణు, నగేష్, వీరబాబు, అనిల్, ఉపేందర్, సన్నాయిల శ్రీను, శ్రీను, శివ, వెంకన్న, వీరబాబు, వీరయ్య, కనకయ్య, సన్నాయిల వెంకన్న, వీరయ్య, శంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైదిరెడ్డి ఎమ్మెల్యే గా రెండవసారి కావాలంటూ పాదయాత్ర

**- పొనుగోడు రామాలయం నుండి ఎర్రవరం శ్రీ బాల లక్ష్మీ నరసింహ దేవస్థానం వరకు**




గరిడేపల్లి,నవంబర్ 25(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం బిఆర్ఎస్ శానంపూడి సైదిరెడ్డి రెండవసారి ఎమ్మెల్యే కావాలని మరియు కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని బిఆర్ఎస్ నాయకులు సైదిరెడ్డి గెలుపు కొరకు గ్రామంలో గడపగడప కెసిఆర్ సంక్షేమ పథకాలు వివరిస్తూ రైతులు మహిళలకు విద్యార్థులకు వచ్చిన తర్వాత మరికొన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం అని ప్రచారం



నిర్వహించి పాదయాత్రగా బిఆర్ఎస్ యూత్ నాయకుడు అనంతుల కరుణాకర్ మిత్రబృందం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్ర ని ప్రారంభించిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జోగు అరవింద్ రెడ్డి, ఎంపిటిసిలు వెంకటరమణ, రామ్ సైదులు గ్రామ పార్టీ అధ్యక్షుడు చామకూరి అంజి మాజీ సర్పంచులు నందిపాటి సైదులు, బిల్ల సత్యనారాయణ, ఉపసర్పంచి జి.సైదిరెడ్డి, మచ్చ పోతుల కృష్ణ, సుందరి బసవయ్య, చంద్రయ్య, కటికం గోపయ్య, కుర్రి వెంకన్న, ఫకీర్, రాంబాబు, సామ్రాట్, పిచ్చయ్య, నెలపట్ల అశోక్, కార్తీక్, సాయి, రఫీ, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, మహిళలు, మరియు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## గడప గడపకు జోరందుకున్న బిజెపి ప్రచారం

పెబ్బేరు, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలో బునాదిపురం పాతపల్లి సుగూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకత్వం బలపర్చిన వనపర్తి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి గెలుపు కోసం ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన పాల్గొని అనుజ్ఞా రెడ్డి సతీమణి మరియు మాతృమూర్తి అరుణమ్మ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ అనుజ్ఞారెడ్డినీ గెలిపించాలని కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని వారు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కల్పన మాట్లాడుతూ అనుజ్ఞ రెడ్డి కమల పువ్వు గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో ప్రజలను కోరారు. అనుజ్ఞ రెడ్డిఓటు వేసి గెలిపిస్తే పెబ్బేరు మండలంలోని మహిళలకు నిరుద్యోగులకు ఉపాధి కల్పన కల్పిస్తామని అదేవిధంగా పార్లమెంటులో నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చి మహిళలకు చట్టాసబల్లో కురుచున్నే అవకాశం ఇచ్చారని, ఎస్సీ ఏబిసిడిలా వర్గీకరణ గురించి పార్లమెంటులో చట్టం చేస్తున్న బిజెపి పార్టీని ఆదరిద్దామని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి బీసీని ముఖ్యమంత్రి ప్రకటించిన భారతీయ జనతా పార్టీని ఆదరిద్దామని, సామాజిక వర్గానికి న్యాయం చేసే పార్టీ భారతీయ జనతా పార్టీని ప్రజలు గుర్తించాలని, అదేవిధంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పన కల్పిస్తామని గ్రామంలో అర్హులైన కుటుంబాలకు మహిళలకు ఉచితంగా సిలిండర్ల పంపిణీ, సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఫ్రీగా ఆవాస్ యోజన కింద ఇల్లు, వనపర్తికి రైల్వే సౌకర్యం కల్పిస్తూ అదేవిధంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద 18 బిసి కులాలకు వారికి ఉపాధి కల్పించేందుకు వారి పనిముట్ల కోసం మూడు లక్షల రూపాయలు



సబ్సిడీ కింద మంజూరు చేపిస్తామని అదేవిధంగా నియోజకవర్గంలో పత్తి పేదలను గుర్తించి నిత్యవసర సరుకులు అందిస్తూ సహాయం చేయడం జరిగిందని గత మూడు సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో పేదవాళ్లకు ఏమైనా ఆపద వచ్చిన వారింట్లో కార్యాలు జరుగుతే తనవంతు ఆర్థిక సాయం చేశారని, ప్రజలు అనుజ్ఞ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఓటు వేసి గెలిపిస్తే ఎల్లప్పుడూ నియోజకవర్గంలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తామని వారు భరోసా ఇచ్చారు. వారి వెంట జిల్లా ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ. జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి షుగరు లక్ష్మీ, మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్, మండల ఉపాధ్యక్షులు దేవేందర్, నాయుడు మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్ యాదవ్, మండల కార్యదర్శి జగదీష్, బూత్ అధ్యక్షులు నరేష్, కరుణాకర్, ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**- అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం**

**- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**






ఇబ్రహీంపట్నం, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ నాయకుల మోసపు మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని,
నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని, ఎమ్మెల్యే అభ్యర్థి శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు రాందాస్ పల్లి, మల్ శెట్టి గూడ, చింతపల్లి గూడ, మంగళ్ పల్లి, సాహెబ్ గూడలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రచార కార్యక్రమం జోరుగా సాగింది. మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి గల్లీ గల్లీలో వేలాది ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిబట్ల మున్సిపాలిటీలో పెద్దఎత్తున అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు ఆదిబట్ల మున్సిపాలిటీ అంటే రాష్ట్రమే కాదు, దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకలు ఉంటాయి కాంగ్రెస్ కు ఓటు వేస్తే మళ్ళీ కరెంట్ కష్టాలు తప్పవు అని, ఇక్కడ ఉన్న పార్టీ అభ్యర్థులు కనీసం ఫొటి ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కారు జోరుకు స్వచందంగా ప్రజలు ముందుకు వస్తున్నారని, ఎంకెఆర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ ద్వార 1068 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఈ మారు ప్రభుత్వం ఏర్పడితే కొత్త రేషన్ కార్డులతో పాటు ప్రతీ నీరుపేదలకు 120గజాల ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూంలు మాంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. మన ప్రాతంలో ఫాక్స్‌కాన్ కంపెనీ లో వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకి నేనూ ఎప్పుడు సేవకుడనేనని ఓటు వేసే ముందు



నిత్యం తమ కండ్ల ముందు ఉన్న అభివృద్ధిని చూసి ఆలోచించి అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాలని, మంచి చేస్తున్న ప్రభుత్వాన్నే మళ్ళీ కొనసాగించేందుకు కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మంగళ్ పల్లి లో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక భాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి తీగల కృష్ణా రెడ్డి, నాయకులు దండెం రాంరెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ ల అధ్యక్షులు, నాయకులు,పార్టీ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**- చేరిన శాఖాపూర్ సర్పంచ్ మేకల రవికుమార్ యాదవ్**

పెబ్బేరు, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో శాఖాపూర్ సర్పంచు మేకల రవికుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లో అధికార పార్టీ సర్పంచ్ గా వున్న అనేక అవమానాలకు గురి చేసి నన్ను మానసికంగా వేధించారని అందుకే ఆత్మ గౌరవం లేని బిఆర్ఎస్ పార్టీ లో ఉండలేక తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చిన సోనియా గాంధీ, నాయకత్వంలో పని చేయాలని నిర్ణయం తీసుకుని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి. మక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తలకంటి శ్రీనివాస్ రెడ్డి, గువ్వల చెన్నయ్య, మోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను సర్వనాశనం చేసిన బీఆర్ఎస్

**- కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి**



పెబ్బేరు, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ పురుడు పోసుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నాయకులు సర్వనాశనం చేశారని కాంగ్రెస్ నాయకులు బి. రాంచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు 1200 మంది బలిదానాలతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన సాగిందని, ఇకనుంచి అలా కాకుండా అందరికీ న్యాయం జరిగేలా కాంగ్రెస్ పాలన వచ్చేలా యువత ఆలోచించి ఓటు వేయాలన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పాలనలో విసుగు చెందారని, మార్పు కోరుకుంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. ఓటర్లు హస్తం గుర్తుకు ఓటేసి మేఘారెడ్డిని గెలిపించాలని కోరారు.

## ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్ మూత



నల్గొండ ని నల్గొండ పాతబస్తీ నుంచి మునుగోడు వైపు వెళ్లే మార్గంలో ప్రయాణం ఇబ్బంది కరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారి విస్తరణ పనులు నిలిచిపోయాయి. ఏడాది కింద రూ.4.5 కోట్లతో ప్రారంభించిన పనులు స్టార్ ఫంక్షన్ హాల్ నుంచి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు అసంపూర్తిగా వదిలేశారు. ఈ రోడ్డు విస్తరణ కోసం ఇరువైపులా ఇళ్లను కూల్చివేశారు. యూజీడీ పైపులైన్లు ధ్వంసం కావడంతో వాటికి మరమ్మతులు పూర్తి చేశారు. అయినా రోడ్డు పనులు పట్టాలెక్కలేదు. రోడ్డు విస్తరణ కోసం పాత సీసీ రోడ్డును తవ్వేయడంతో గుంతలుగా మిగిలాయి. దీంతో నెల రోజులుగా ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తరచూ వాహనదారులు అదుపు తప్పి కింద పడిపోతున్నారు. రోడ్డు విస్తరణలో పాత మురుగు కాల్వలు తొలగించడంతో స్థానికులు వృథా జలాలను, మురుగు నీళ్లను రోడ్లపై వదిలేస్తున్నారు. దీంతో రోడ్డు చిత్తడిగా, బురదమయంగా మారుతోంది. యూజీడీలో అంతర్భాగంగా ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్ మూతలు ఎగుడు దిగుడుగా ఏర్పాటు చేయడంతో అవి ప్రమాదకరంగా మారాయి. అధికారులు స్పందించి రోడ్డు విస్త రణ పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

నంగునూరు : నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారాయి. చిన్న చిన్న సమస్యలు ఏర్పడినప్పుడు వాటి నుంచి వచ్చే మిరుగులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లేదారిలో రోడ్డు పక్కనే చేతికందే ఎత్తులో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారు. దీనిపక్క నుంచే విద్యార్థులు వెళ్తుంటారు. దానిచుట్టూ కంచె ఏర్పాటుచేయాలని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందని గ్రామస్థులు వాపోయారు. అలాగే వెంకటాపూర్ నుంచి కోనాయిపల్లి వెళ్లే రోడ్డులో రోడ్డు పక్కనే ట్రాన్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. నంగునూరు నుంచి జాలపల్లికి వెళ్లే రోడ్డులోని పెద్దవానిబండ బండ సమీపంలో, గాంధీ విగ్రహం దగ్గర ఇళ్ల మధ్యలో రక్షణ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు. ఇక్కడ కోతుల బెడద మూలంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

# పట్నం లో దూసుకెళ్తున్న కారు

**– రోజురోజుకు పెరుగుతున్న గులాబీ దళం**
**– మంచిరెడ్డి కిషన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్న నేతలు**
**– ఇబ్రహీంపట్నం గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమే**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో కారు జోరు రోజు రోజుకు పెరిగి వార్ వన్ సైడ్‌లా కన్పిస్తోంది. నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి నిత్యం బారీగా చేరికలు జరుగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిదులు గులాబీగూటికి చేరుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖామయని సర్వేలన్నీ చెప్తున్న క్రమంలో చేరికల పర్వం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఆయన గెలుపే లక్ష్యంగా వందల సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ దళంలో చేరుతున్నారు. యాచారం, ఇబ్రహీంపట్నం, మంచాల, అబ్దులపూర్మెట్ మండలాలతో పాటు ఇబ్రహింపట్నం, ఆదిభట్ల, తుర్కాయంజాల్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీల లో కారు దూసుకెళ్తుంటే హస్తం బేజారవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ప్రగతి నివేదన యాత్ర విశేషస్పందన ఇవ్వగా, ఈ నెల 14 న ఇబ్రహీంపట్నంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ రాజకీయ సమీకరణాలను తారుమారు చేసింది. ముఖ్యమంత్రి చేసిన ఆసక్తికర మాటలు బహుజనుల్లో ఆలోచింపజేసింది. ఈ క్రమంలో బహుజనవర్గాలకు చెందిన ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,యువజన విభాగం పిల్లి అభినంద్ యాదవ్, వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితి పార్టీలో పెద్ద ఎత్తున పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికి ప్రశాంత్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొమ్మిదేండ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఇబ్రహీంపట్నం లో ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సేవలను గుర్తించి బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రకటించారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలీకేరీ**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): జిల్లాలో శాసనసభ ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలీకేరీ కోరారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం లోని తన ఛాంబర్ లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ స్లిప్పులు పంచండం జరిగిందని, 96,405 ఓటర్ గుర్తింపు కార్డులు బిఎల్ఓల ద్వారా ఈ నెల 26వ తేది నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఎలాంటి ఎన్నికల బూత్ ఏర్పాటు చేయరాదని, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులపై ఆక్రమణల ద్వారా, మతపరమైన ప్రదేశాలలో ప్రాంగణాలలో, విద్యాసంస్థలు ఆసుపత్రులకు ఆనుకొని ఉన్న చోట ఎన్నికల బూత్ ఏర్పాటు చేయరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ఓటర్లను అడ్డగించరాదని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు లోను చేయకూడదన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఎటువంటి ఎన్నికల ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నియమించిన పరిశీలకులు, అధీకృత ఎన్నికల/ పోలీస్ అధికారులకు మినహా, ఇతరులకు పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు, వైర్లెస్ సెట్లు అనుమతించరని, పోలింగ్ స్టేషన్ కు వంద మీటర్ల పరిసరాలలో ఉపయోగించరాదని తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛయుత వాతావరణంలో నైతికంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలన్నారు. ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలన్నారు. జిల్లా యంత్రాంగానికి అన్ని విధాల సహకరించి ఎన్నికలు సజావుగా విజయవంతంగా జరిగేలా చూడాలని కలెక్టర్ కోరారు. ఈ యొక్క సమావేశంలో ఎన్నికల విభాగపు అధికారి సైదులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులంత ఏకమై కేటీఆర్,కేసీఆర్ ని ఓడించాలి

**– కేసీఆర్ ఫ్యామిలీ హఠావో తెలంగాణ బచావో**




రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): సిరిసిల్ల కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ రక్షణ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్దగల గ్రంథాలయ సమీపంలో సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో (మహిపాల్ యాదవ్ తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఏసి) సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్పిఎస్ (గ్రూప్ వన్ గ్రూప్ టూ పరీక్షల్లో ప్రవళిక అనే అమ్మాయి ఉద్యోగాలకు అప్లై చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం పేపర్ లీకులు, పేపర్లు అమ్ముకోవడం. వలన ఆ అమ్మాయి తీవ్ర నిరాశకు గురై సద్దుల బతుకమ్మ పండుగ రోజున చిన్ని ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని పేర్కొన్నారు. నేను చాలా నష్ట జాతకురాలు అని ప్రభుత్వం నిరుద్యోగులను చిన్న చూపు చూస్తూ పేపర్ లీకులు ఉద్యోగాలను అమ్ముకుంటుంది అని సూసైడ్ లెటర్ రాసి చనిపోయిందని మీ సిరిసిల్ల ఎమ్మెల్యే ప్రవళిక అనే అమ్మాయి గ్రూప్ అసలే అప్లై చేయలేదని అన్న కేటీఆర్ ను దయచేసి దండం పెడతా నిరుద్యోగులరా, సిరిసిల్ల పద్మశాలి ఓటర్లారా, నియోజకవర్గ ప్రజలారా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న కెసిఆర్, కేటీఆర్ ను ఓడించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక నిరుద్యోగులు పాల్గొన్నారు.

# పశ్చిమాన నీటి కష్టాలు, కదలని ప్రాజెక్టులు



ఒంగోలు, : జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశం ఎట్టకేలకు జరగనుంది. గత సమావేశం జరిగి దాదాపు పదకొండు న్నర నెలలు గడ̍వగా ఇప్పటికి కీలక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికా రులకు ఆ సమావేశం గుర్తుకొచ్చింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యవేక్షణలో ప్రతిరెండు మాసాలకు ఒకసారి డీఆర్సీ జరగాలి. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో నలుగురు ఇన్‌చార్జి మంత్రులను నియమించగా అందులో తొలి ఇద్దరు ఒక్క సమావేశం కూడా నిర్వహించకుండానే మారారు. మూడో మంత్రి పి.విశ్వరూప్ రెండున్నరేళ్లలో ఐదుసార్లు నిర్వహించారు. ఇక ప్రస్తుత ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున ఏడాది క్రితం నియమి తులు కాగా గతేడాది మే 6న ఇక్కడ డీఆర్సీ సమావేశం నిర్వహిం చారు. ఇప్పటికి కనీసం ఐదుసార్లు జరపాల్సి ఉండగా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి, అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ సమావేశం నిర్వహణలో ఉదాసీనత, జిల్లాలో పాలనా వ్యవహారాలు, పథకాల అమలు, అస్తవ్యస్తంపై ఈనెల 9న 'డీఆర్సీ నిర్వీర్యం' శీర్షికన ఆం?ధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో బాధ్యులందరిలోనూ కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో డీఆర్సీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రకాశం భవన్‌లో ఉదయం పదిగంటలకు ఇన్‌చార్జి మంత్రి నాగార్జున అధ్యక్షతన జరిగే సమావేశానికి కీలక అంశాలపై అధికారులు అజెండా సిద్ధం చేశారు. తాగునీరు, వెలిగొండ ప్రాజెక్టు, హౌసింగ్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అంశాలు అందులో ఉన్నాయి. జిల్లా శాశ్వత అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఈ నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అధికారం లోకి వచ్చిన ఏడాదిలో నీరిస్తామన్న వెలిగొండ ప్రాజెక్టు ఎండమావిని తలపిస్తోంది. ఈ ఏడాది అక్టోబరుకు మరో ముహూర్తాన్ని ఇటీవల సీఎం జగన్ ప్రకటించారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.3,600 కోట్లు అవసరం కాగా ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.101 కోట్లు కేటాయించారు. ఇక యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ నిర్మాణాలు ప్రారంభం కాలేదు. మార్కాపురం మెడికల్ కాలేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిమ్జ్, పారిశ్రామిక కారిడార్ కదలిక లేకపోగా రైల్వే, రోడ్డు ప్రాజెక్టులు అడుగు ముందుకు, మూడడుగులు వెనక్కి అన్న చందంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామస్థాయిలో నిర్మించ తలపెట్టిన సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ ఇతరత్రా ప్రాధాన్యత భవనాలు ముందుకు సాగడం లేదు. ఉపాధి హామీ పథకం గతంతో పోల్చితే వెనుకంజలో ఉంది. గృహ నిర్మాణం ముందుకు సాగడం లేదు. రెండేళ్లలో ఐదు ముహూర్తాలు మార్చారు. మంజూరు చేసిన 68వేల ఇళ్లలో 12వేలు మించి పూర్తికాకపోగా చాలా కాలనీలు చిట్టడవులను తలపిస్తున్నాయి. పశ్చిమప్రాంత ప్రజలు తాగునీటి కోసం తల్లడిల్లిపోతున్నారు. దాదాపు 150 ఆవాసాల్లో ట్యాంకర్ల నీరే దిక్కుగా ఉండగా ఈ ప్రభుత్వం వచ్చాక నీటి సరఫరా బిల్లులు కూడా ఇవ్వక రూ.132కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

# ప్రతిభ కనబరిచిన రామన్నపేట డిగ్రీ కళాశాల విద్యార్థులు

**– అంతర కళాశాల ఖో ఖో.... పోటీల ప్రథమ స్థానం**
**– పోటీలు నిర్వహించిన ఎంజీ యూనివర్శిటీ**





రామన్నపేట, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో జరిగిన అంతర కళాశాలల ఖో–ఖో బాలుర విభాగంలో రామన్నపేట ప్రభుత్వ కళాశాల టీమ్ ప్రథమ స్థానము కైవసము చేసుకుంది. ఈ టీమ్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జె.ఈశ్వర్, జి.కృష్ణ, బలరాం మరియు కిషన్ లు కోలకతా లో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. అదేవిధంగా అంతర్ కళాశాలల ఖో–ఖో బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన రేణుక, తమిళనాడులో జరిగే అంతర విశ్వవిద్యాలయాల టోర్నమెంటకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థిని, విద్యార్థులందరూ విశ్వవిద్యాలయాల స్థాయి లో జరిగే టోర్నమెంట్ లకు మహాత్మా గాంధీ యూనివర్సటీ( నల్గొండ) తరపున పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను కోచ్ సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాహతఖానమ్ ప్రత్యేకంగా అభినందించి మరిన్ని విజయాలు సాధించాలన్నారు. అదేవిధంగా ఎ.ఓ.మంజ్రి, మరియు అధ్యాపక, అద్యపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# నీళ్లు, నిధులు, నియామకాల్లో కేసీఆర్ విఫలమయ్యారు

**– రాష్ట్ర ప్రజలకు ఉచితంగా అయోధ్య దర్శనం కల్పిస్తాం**
**– మేము ఎవరిపై దాడి చేయం.... మాపై దాడికి వస్తే వదిలిపెట్టం**
**– సకల జనుల విజయ సంకల్ప సభలో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి**








రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): దేశంలో అన్ని రంగాలలో మోది సర్కార్ అభివృద్ధి చేస్తుందని, ఉత్తర ప్రదేశ్ సీఎం ఆదిత్యనాథ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ పట్టణంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో శనివారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వికాస్ రావుకు మద్దతుగా ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంపన్న రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, తెలంగాణ ప్రజల్ని బిఆర్ఎస్ పార్టీ మోసం చేస్తుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా అయోధ్య దర్శనం కల్పిస్తామని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ దోపిడీకి పాల్పడుతుందని, వేములవాడలో బిజెపి అభ్యర్థి వికాస్ రావుకు మద్దతు ఇవ్వాలని కోరారు. బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తోందని, ఆ రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీ బిసిలకు వర్తింప చేస్తామని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవన్ని అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. ఇక్కడ అధికార నాయకులు రాష్ట్రాన్ని అవినీతి మయంగా మార్చారని మండిపడ్డారు. నీళ్లు నిధులు నియామకాల్లో సీఎం కేసీఆర్ విఫలం మయ్యారని వాపోయారు. .

మేము ఎవరిపైన దాడి చేయం, దాడికి వస్తే వదిలిపెట్టేదే లేదని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణలో ముస్లింలను అధికార పార్టీ తప్పు దోవ పట్టిస్తుందని, తెలంగాణ కోసం మీరందరూ కలిసికట్టుగా కొట్లాడాలని సూచించారు. మీరందరూ బిజెపి పార్టీని ఆశీర్వదించి కమలం గుర్తుపై ఓటు వేసి వికాస్ రావు ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్లా నియోజకవర్గ అభ్యర్థి రాణి రుద్రమ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మాంటిసోరి స్కూల్ లో ఘనంగా సెల్ఫ్ గవర్నమెంట్ డే







రాజాపేట, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలోని మాంటిసోరి స్కూల్ లో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులలోకి వెళ్లి విద్యాబోధన నిర్వహించారు. ఉపాధ్యాయులుగా వేషాధారణతో అందంగా అలంకరించుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎండి జాహిద్ ని ఆరవ, రెండవ తరగతి తెలుగు చక్కగా బోధించడంతో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. సాయంత్రం ముగింపు సమావేశంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తమ అనుభవాలను తెలిపారు. సంతోషంగా ఉందన్నారు. జహెద్ కి ప్రత్యేకంగా బహుమతి అందజేసి అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలుపు ఖాయం






**– ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

సూర్యాపేట, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): రాష్ట్రం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రాహ్మరథం పడుతున్నారని, సూర్యాపేట నియోజకవర్గంలో విజయం మాదే అని కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని, మాజీ మంత్రి సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. పట్టణంలో ని 7,25,26,40వ వార్డులలో కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు ఎస్కే.జహంగీర్, రాధాబాయి, మన్నెం మల్లేష్, అన్నమయ్య రాము, ధైదా రవి, శివ ల అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ తల్లి, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల దొరల పాలనలో ప్రజల విసుగు చెంది కాంగ్రెస్ పార్టీ ని గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు హామి నిచ్చిందని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఊసే లేకుండా కెసిఆర్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో పప్పుల శ్రీనివాస్ నాయుడు, రహీం, సతీష్, శ్రీను, సాయి, ప్రవీణ్ సందీప్, వార్డు ఇంచార్జీ కోడి శివ యాదవ్, మత్స్య పారిశ్రామిక సంఘం మాజీ అధ్యక్షులు

గుంటి సైదులు ముదిరాజ్, యాట వెంకన్న ముదిరాజ్, మర్రిపెద్ది రమాదేవి, పిల్లి దుర్గ, కావేటి రమణ, కోడి వెంకమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు మోర శభరీ, చందనబోయిన వెంకటేష్, గోంద్ర హరీష్, సారగండ్ల సాయి, నక్క మణి, నల్లమేకల నరేష్, బోయిన సాయి, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# మీ...గ్రామాల అభివృద్ధిని చూసి ఓటు వేయండి





**- ఈ ఎన్నికల్లో ధర్మమే గెలుస్తుంది**
**- లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాలలో ఇంటింటా ప్రచారం**
**- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య**

నకిరేకల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): ఈ నెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మమే గెలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాలలో శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేరు వేరుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ నాపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే తొక్కిపడేస్తానడం అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆయన అన్నారు. మీ గ్రామాల అభివృద్ధి చేసింది ఎవరో మీరే చూడాలని, చేసిన అభివృద్ధి నీ చూసి ఓటు వేయాలని అన్నారు. ఇంతకుముందు ఉన్న ఎమ్మెల్యే పిడికెడు మట్టి కూడా పోయాలేదని, ఈ గ్రామాలకు ఎన్నో నిధులు ఇచ్చి పనులు చేశామని, అందరూ ఒక సారి ఆలోచించాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడ ప్రచారం చేసిన వారికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతుంటే సహించేది లేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారని ఆయన అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నకిరేకల్ లో తాను ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలవబోతున్నామని అన్నారు. లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామంలో ప్రతి ఒక్కరికి పెన్షన్లు, రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని, ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటేసి మరొకసారి నన్ను అసెంబ్లీకి పంపించినట్లయితే నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుంటానని తెలిపారు. అన్ని గ్రామంలో ప్రతి కుటుంబానికి ఎదో ఒక రకమైన సంక్షేమ పథకాలు అందయని, మీ గ్రామాల్లో చాలా రకాల అభివృద్ధి పనులు పూర్తి చేశామని, చివరగా ఏమైనా మిగిలి ఉంటే వాటికి కూడా పూర్తి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, బత్తుల శంకరయ్య, సర్పంచ్ ఉప్పు ప్రకాష్, ఉప సర్పంచ్ లు బత్తిని మహేష్, గండికోట ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు కోయగూరి వెంకన్న, బద్దం శ్రీనివాస్, మండల యువజన విభాగ అధ్యక్షులు బత్తుల వెంకటేషం, వార్డు సభ్యులు చిత్రకంటి స్వామి, బత్తుల మానస ప్రకాష్, నీల మల్లేష్, పొట్ట సుగుణమ్మ, చిట్టోజు అండాలు, నాయకులు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ వేమవరపు సుధీర్ బాబు, ముక్కముల దుర్గయ్య, బందేల రాములు, సాల్వేరు అశోక్, ఎస్కె. చాంద్, బద్దుల రమేష్, నాయకులు, పులిపలుపుల వీరాస్వామి, బీమగాని వీరాస్వామి, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**- వెంకిర్యాల జెడ్పీ హైస్కూల్, స్కూల్ అసిస్టెంట్ జి.గాయత్రి సస్పెండ్**
**- సస్పెండ్ చేస్తూ ఉత్తులు జారీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ రెడ్డి**
**- శిక్షణా కార్యక్రమానికి 2గంటల ఆలస్యమే కారణం**
**- సస్పెండ్ కాలంలో ముందస్తు సమాచారం లేకుండా హెడ్క్వార్టర్ దాటి వెళ్ళొద్దని హెచ్చరిక**




భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు బీబీనగర్ మండలం, వెంకిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ జి.గాయత్రి ని విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం నాడు రాయగిరి లోని విద్యా జ్యోతి హైస్కూలులో జరుగుతున్న రెండవ విడుత ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి ఉదయం 9.00 గంటలకు హాజరు కావలసివుండగా ఆమె 2 గంటలు ఆలస్యంగా శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆలస్యానికి కారణములు అడిగితే అల్ప కారణాలు తెలుపుతూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇవ్వడం జరిగిందని, ఆమె ఎన్నికల విధుల పట్ల బాధ్యతగా లేదని అట్టి ఉత్తర్వులలో పేర్కొంటూ సివిల్ సర్వీసెస్ రూల్స్ 1991 ప్రకారం నిబంధన 8 లోని సబ్ రూల్ (1) ప్రకారం ఆమెను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలములో ముందు అనుమతి లేకుండా ఆమె హెడ్క్వార్టర్స్ దాటి వెళ్లరాదని అట్టి ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకావాలి

**- జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా**

భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులకు ఈనెల 26, 27, 28 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. ఇతర జిల్లాలలో ఓటు ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ఫామ్12 ఆ జిల్లాల ఎన్నికల అధికారులకు పంపించడం జరిగిందని, సంబంధిత బ్యాలెట్ పేపర్ రాగానే సమాచారం అందించడం జరుగుతుందని,

వారు విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల, వెన్నెల ఇంజనీరింగ్ కాలేజీలలో ఏర్పాటుచేసిన పెసిలిటేషన్ సెంటర్లలో తమ ఓటు వినియోగించు కోవాలని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

# పాలన మారాలి....కాంగ్రెస్ రావాలి

**- కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ**
**- రాంరెడ్డి దామోదర్ రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలి**
**- పీసీసీ జనరల్ సెక్రెటరీ బాల లక్ష్మి**
**- నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న**



సూర్యాపేట, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): పాలన మారాలి...కాంగ్రెస్ రావాలి అని పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, తుంగతుర్తి కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ బాల లక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 10 వార్డులోని ప్రచారానికి, వార్డు ఇంచార్జ్ జానకి విల్సన్, నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో రాంరెడ్డి దామోదర్ రెడ్డిని 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో, నీళ్లు,నిధులు, నియామకాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తానన్న వాగ్దానాన్ని నెరవేర్చకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరుస్తుందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని ఇంతవరకు పేదలకు ఇవ్వకుండా నిరాశ చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నారు అని వాపోయారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ఇతర దేశాలలో సంపాదించుకుంటున్నాడు కానీ పేదల ప్రజల బ్రతుకులు మారడం లేదని కేవలం ఒకే కుటుంబం తెలంగాణ మీద పడి దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దామోదర్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి టిఆర్ఎస్ పార్టీ పేటలో దుష్ప్రచారం చేస్తున్నారని త్వరలోనే వారి పాలనకు ప్రజలు చమర గీతం పాడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరారపు మూర్తి, బంగారు సైదులు, బొజ్జ సుధీర్, బచ్చల కురు సైదులు, చింత మహేష్, చెరుకుపల్లి వెంకన్న, బొజ్జ సుమన్, ఇరుగు సైదులు, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో న్యాయ విజ్ఞాన సదస్సు








**- ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు**
**- పౌరులందరికీ సమ న్యాయం అందించడమే లక్ష్యం**
**- మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రదీప్**
**- పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన**

భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండలం కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు మామిడి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన లు హాజరైనారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 39ఏ ప్రకారం భారత పౌరులందరికీ సమన్యాయం అందించాలనే లక్ష్యంతో న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భవించిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రదీప్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచింపబడిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఏ ప్రకారం పిల్లలకు(0-18 సంవత్సరాల) ఉచితంగా న్యాయం అందిస్తారని ఆయన తెలిపారు. వీరితో పాటు మహిళలకు, వికలాంగులకు, వయోవృద్ధులకు, ప్రకృతి విపత్తుల బాధితులకు, సంవత్సర ఆదాయం 3 లక్షల లోపు వారందరికీ ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని ఆయన అన్నారు. సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందన మాట్లాడుతూ భారత రాజ్యాంగంను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులలో రచించి అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్, హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ లకు అందజేసిన రోజును జాతీయ న్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆమె అన్నారు. నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆమె అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పాల్వంచ జగతయ్య, దంతూరి సత్తయ్య, లీగల్ ఆర్గనైజర్ సాయి, ఫారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మారని గీతా కార్మికులు బతుకులు


**- తాడి చెట్టు పైనుండి పడిచీకట్ల బుచ్చయ్య మృతి**
**- గౌడులు ఇలా చవాల్సిందేనా....?**
**- గాలికొదిలేసిన సేఫ్టీ మోకుల కథ...!**
**- ద్రిగ్భ్రాంది వ్యక్తం చేసిన గౌడ సేనా జాతీయ అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్**
**- గౌడుల చావులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి**
**- మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి**





హన్మకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(తీన్మార్ న్యూస్): మారని గీతా కార్మికుల బతుకులు తాడి చెట్టు పైనుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే కమలపూర్ మండల కేంద్రానికి చెందిన చీకట్ల బుచ్చయ్య గౌడ్ (54) అనే గీతా కార్మికుడు కుల వృత్తి లో భాగంగా రోజు వారిగానే శనివారం సాయంత్రం ప్రమాద వశాత్తూ తాడి చెట్టు మీద నుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గౌడ సేనా జాతీయ అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ తీవ్ర ద్రిగ్భ్రాంది వ్యక్తం చేశారు. గౌడుల చావులకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎప్పటికీ గౌడులు ఇలా చావల్సిందెనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం కుల వృత్తిదారులకి సేఫ్టీ మోకులు ఇస్తామని చెప్పి, ఇప్పుడు కట్టు కథ అల్లినట్టు, ఇప్పటి వరకు ఉసు లేకుండా చేసింది. ఆదినారాయణ కుటుంబాన్నీ ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్తులు ఇలా తాడి చెట్టు మీద నుండి కింద పడిన గీతా కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. అధికారులు ఆలస్య చేయకుండా ప్రభుత్వం నుండి రావాల్సిన ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు

# ప్రధాన ఆసుపత్రికి కొత్త వైరస్ తాకిడి



కరీంనగర్ :జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి కొత్త వైరస్ తాకిడి మొదలైంది. ప్రతిరోజు జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల్లో ఎక్కువ మంది ఈ కొత్తరకం హెచ్3ఎన్2 ఇన్ఫ్లూయెంజా వైరస్ భారీనపడిన వారే వస్తున్నారు. బాధితులకు అవసరమైన చికిత్స ఆసుపత్రిలో అందుతుండ దంతో ప్రాణంతకమేమీ కాకుండా నాలుగైదు రోజుల్లో తిరిగి ఇంటికి వెళ్తున్నారు. చిన్న,పెద్ద అనే తేడా లేకుండా అందరినీఈ వైరస్ ఇబ్బంది పెడుతుంది. వ్యాధి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటే మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటివరకు వచ్చిన రోగులందరిని పరీక్షించి ఇక్కడే అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నామని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పేర్కొంటున్నారు. జిల్లా ఆసుపత్రిలో రోజుకి 100కుపైగా ఓపీ వస్తుం డగా ఇందులో 70 నుంచి 80 మంది రోగులు హెచ్3ఎన్2 ఇన్ఫ్లూ యెంజా వైరస్‌తో బాధపడుతున్నవారు ఉంటున్నారు. చిన్నపిల్లల ఓపీ సైతం రోజు 50కిపైగా ఉండగా ఇందులో అడ్మిషన్‌లు పదుల సంఖ్యలో ఉంటున్నాయి. పిల్లలు తీవ్ర జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు.

# వేరుసెనగ రైతులకు గరిష్ఠ ధర బెంగ



సూర్యాపేట: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో వేరుసెనగ ధర తగ్గుతూ.. పెరుగుతూ ఉంది. గత రెండ్రోజులుగా గరిష్ఠంగా రూ.5,163 పలికింది మార్కెట్‌కు 15 బస్తాల వేరుసెనగ వచ్చింది. అధికారులు ఉత్పత్తులను పరిశీలించి గరిష్ఠ ధర రూ.రూ.8119లుగా నిర్ణయించారు. మాత్రం భారీగా తగ్గిపోయింది. కనిష్ఠ, గరిష్ఠ వెల రూ.4692కే పరిమితమైంది. రెండ్రోజులకోసారి ఇలా వెల పడిపోతూ అప్పుడప్పుడు పెరుగుతుండటంతో వేరుసెనగ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ధర వ్యత్యాసం రూ.2,956లకు పైగా ఉంటుండటంతో దిగులు చెందుతున్నారు. ఐదురోజుల క్రితం కోదాడ మండలం కాపుగల్లుకు చెందిన రైతు రూ.2వేల రవాణా ఖర్చు భరించి 60 బస్తాల వేరుసెనగ కాయలను మార్కెట్‌కు తీసుకొచ్చారు. కమీషన్‌దారే రైతుకు ఫోన్ చేసి మరీ రప్పించారు. తీరా మార్కెట్‌కు వచ్చిన తర్వాత రూ.6669 ధరగా నిర్ణయించారు. దీంతో ఒక్కసారిగా ఆ రైతు కంగుతిన్నాడు. తమ గ్రామంలో గ్రామస్థులు కిలో రూ.80 చొప్పున అడిగినా విక్రయించలేదని వాపోయాడు. చేసేది లేక సరకును తిరిగి ఇంటికి తీసుకెళ్లారు.

# 2023-24కు ఉపాధి ప్రణాళిక సిద్ధం



మెదక్:ఉపాధిహామీ పథకం కూలీలకు 2023-24కు కల్పించాల్సిన పనిదినాలను రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు ఖరారు చేశారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యటించి పంచాయతీల వారీగా గుర్తించి తీర్మానాలు చేశారు. ఎంపీడీవోలు, సాంకేతిక, కంప్యూటర్ సహాయకులు, సర్పంచులు అంతా ఈ ప్రక్రియలో భాగస్వామ ులయ్యారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 40.45 లక్షల పనిదినాలకు 40.61 లక్షలు పూర్తి చేశారు. అత్యధికంగా శివ్వంపేట మండలంలో 3.10 లక్షలు, ఉమ్మడి వెల్దుర్తి మండలంలో 3.12 లక్షలు, అత్యల్పంగా నార్సింగిలో 1.18 లక్షల పనిదినాలు కల్పించారు.

# అభివృద్ధి పనుల పేరుతో ఎర్రమట్టి తరలింపు..!

ధన్వాడ:గుత్తేదారులు, జేసీబీ, టిప్పర్ల యజమానులు అధికారుల కళ్లు గప్పి రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇష్టానుసారంగా మట్టి తరలిస్తున్నారు. పొలాల నుంచి తరలిస్తున్నట్లు పైకి చెబుతున్న ప్రభుత్వ గుట్టలు, రిజర్వు ఫారెస్ట్ గుట్టల్ని ఆనుకొని మట్టిని దోచేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం పన్ను రూపంలో ఆదాయాన్ని కోల్పోతున్నది. జిల్లాలో నారాయణపేట, దామరగిద్ద, ఊట్కూర్, మక్తల్, మాగనూర్, మరికల్, నర్వ మండలాల్లో విస్తారంగా గుట్టలు ఉన్నాయి. అభివృద్ధి పనుల పేరుతో వీటి నుంచి అనుమతులు లేకుండానే మట్టిని తీసుకెళ్తున్నారు. నిబంధనల ప్రకారమైతే మట్టి అవసరం ఉన్న వ్యక్తులు ముందుగా మైనింగ్ శాఖాధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. వారు సంబంధిత స్థలాన్ని పరిశీలించి ఎంతమేరకు మట్టి తరలించాలో నిర్ధేశిస్తూ అందుకు సరిపడ పన్ను చెల్లించాలని ఆదేశిస్తారు. డబ్బులు కట్టిన తర్వాతనే తరలింపునకు అనుమతులు ఇస్తారు. అయితే జిల్లాలో పై నిబంధనలేవీ పాటించడం లేదు. అభివృద్ధి పనులు చేస్తున్న గుత్తేదారులు సమీపంలో ఉన్న గుట్టల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తీసుకెళ్తున్నారు. వీరితో పాటు జేసీబీ, టిప్పర్ల యజమానులు కుమ్మక్కై వెంచర్లకు, ఇళ్ల పునాదులకు మట్టిని తరలిస్తూ జేబులు నింపుకొంటున్నారు. ఒక వారం రోజుల కిందట కంసాన్‌పల్లి, ఏమ్నోన్‌పల్లి బీటీ రహదారికి ఇరువైపులు మట్టి పర్చేందుకు గాను గుత్తేదారు అనుమతులు లేకుండానే ఏమ్నోన్‌పల్లి గుట్ట నుంచి మట్టిని తీసుకెళ్లారు. ఆ వెంటనే మూడు రోజుల కిందట మందిపల్లి గుట్ట నుంచి జేసీబీ సహాయంతో టిప్పర్ల ద్వారా మట్టిని మక్తల్ మండలంలోని వివిధ గ్రామాలకు తరలించారు. ధన్వాడ భారతగట్టు నుంచి ఎర్రమట్టిని యథేచ్ఛగా తీసుకెళ్లారు. ఇక్కడ రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టిని తీసుకెళ్లారు. రైతుల పొలాల నుంచి తీసుకెళుతున్నామని చెబుతూ రిజర్వు ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన హద్దురాళ్లను



ఆనుకొని మట్టిని తీశారు. రాంకిష్టాయపల్లి, మంత్రోనిపల్లి, కిష్టాపూర్, కొండాపూర్, దుదుగుతండా, బుడ్డమర్రితండా శివార్లలో గుట్టలు ఉన్నాయి. ఇళ్ల నిర్మాణాల పేరుతో తరలిస్తున్న మట్టిని వెంచర్లకు అమ్ముకుంటున్నారు. నారాయణపేట మండలంలోని ఏక్లాస్‌పూర్, కోటకొండ, ఊట్కూర్ మండలంలోని నిడుగుర్తి, మక్తల్ మండలంలోని జక్లేర్ గుట్టల నుంచి అభివృద్ధి పనుల కోసమంటూ మట్టిని మండలేతర ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. మట్టిని తీయడం ద్వారా లభిస్తున్న భూమిని ఎవరికి వారే కబ్జా చేసుకుంటున్నారు. కారణాలేమిటో తెలియడం లేదు గాని కబ్జాను అరికట్టడంలో గ్రామ పంచాయతీలు, రెవిన్యూ అధికారులు ఘోరంగా విఫలమవుతున్నాయి. దీనిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతున్నది. ఇష్టానుసారంగా మట్టి తరలిస్తుండటంతో భవిష్యత్ అవసరాలకు మట్టి దొరకని పరిస్థితులు ఏర్పడుతా యన్న అభిప్రాయం జనాల్లో వ్యక్తం అవుతున్నది. ఇకనైన అక్రమ మట్టి తరలింపును అడ్డుకునేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అడుగంటుతున్న సంగంబండ జలాశయం

మక్తల్ :నడి వేసవి రానేలేదు.. సంగంబండ జలాశయంలో నీటి నిల్వలు కనిష్ఠ స్థాయికి చేరువలో ఉన్నాయి. దీంతో కాలువ కింద సాగుచేసే మక్తల్, అమరచింత, నర్వ మండలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. రిజర్వాయర్‌లో కేవలం 1.3టీఎంసీల నీరు మాత్రమే ఉండటం అది కూడా ఒక మీటరు నీటిని మాత్రమే గ్రావిటీ ద్వారా తరలించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ కాల్వ ద్వారా ప్రవహించే నీరు నెమ్మదించి మక్తల్, దండు పరిసరాలు దాటేలోపు వందలకొద్ది మోటార్లతో నీటిని తోడేయడం వల్ల కనీసం మంథన్‌గోడ్ వరకు కూడా నీరు వెళ్లడం లేదు. ఫలితంగా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం ప్రతి ఏటా యాసంగిలో ఆరుతడి పంటలు వరికి బదులు ప్రత్యామ్నాయ పం టలు వేయాలని సూచించినా రైతులు పెడచెవిన పెడుతూ వరిసాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారని వ్యవసాయాధికారులు వాపోతున్నారు. మక్తల్ మండలంలో సగటున యాసంగి వరి 17వేల నుంచి 18వేల ఎకరాలు కాగా ఈ యాసంగిలో 22 వేలకు చేరుతుందని వ్యవసాయశాఖ అధికారి మిథున్‌చక్రవర్తి తెలిపారు. ఈ యాసంగి సాగు మొదట్లో చీడపీడల వల్ల పైరు సరిగా పెరగలేదు. రైతులు అప్పులు చేసి మరీ మందులు పిచికారీ చేయడంతో పెట్టుబడి కూడా అధికమైంది. దీనికి తోడు మార్చినెల మొదటి వారంలో నీటి ఎద్దడి రావడంతో వరిసాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోవచ్చని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ప్రత్యామ్నయంగా కృష్ణానది నీటిని సంగంబండ రిజర్వాయర్‌కు తరలించి రైతుల పంటలు కాపాడాలని చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించింది. జూరాల ప్రాజెక్టులోనూ కేవలం 5 టీఎంసీల నీరు మాత్రమే ఉందని అది వేసవిలో ఏర్పడే తాగునీటి సమస్యకు ప్రత్యామ్నయంగా నిల్వ ఉంచడం జరిగిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మరోపక్క కనీసం నెల రోజులు నీరు



పారితే తప్ప యాసంగి పంట చేతికి రాదని రైతులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. యాసంగిలో వరిసాగు సరికాదు : సంగంబండ రిజర్వాయర్‌కు ఉన్న పరిమితుల దృష్ట్యా యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలి. ఈ విషయాన్ని రైతులకు ఇదివరకే విన్నవించినా వరిసాగు చేసి ఇబ్బంది పడుతున్నారు. జలాశయాల్లో ఉన్న నీటితో వేసవిలో తాగునీటి సమస్య తీర్చిన తర్వాతనే సాగుకు నీటిని ఇవ్వాల్సి ఉంటుంది. ఇది ప్రభుత్వ నిర్ణయం. ఇక ముందు అయిన రైతులు యాసంగిలో ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. జూరాల జలాశయంలో ఉన్న ఐదు టీఎంసీల నీరు ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి ఎద్దడి తీర్చేందుకు సరిపోతుంది. ఎట్టి పరిస్థితిలోనూ ఈ నీటిని సాగుకు ఉపయోగించరాదని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయి. మక్తల్ ప్రాంత రైతులకు సంగంబండ రిజర్వాయర్ తప్ప మరే ప్రత్యామ్నయ నీటి వనరులు లేనందున నీటిని పొదుపుగా వాడుకోవాలి. సమీపంలో బోరుబావులు ఉన్న నీటిని సమర్ధవంతంగా పంటలకు అందించి ప్రస్తుత పరిస్థితుల నుంచి గట్టెక్కాలి.

# ఈ-పాస్‌తో బియ్యం తూకాల్లో అక్రమాలకు అడ్డుకట్ట



వరంగల్:చౌక ధరల దుకాణాల్లో బియ్యం తూకంలో అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం దుకాణాల్లో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఎంఎల్‌ఎస్ గోదాముల నుంచి తమకు సరఫరా చేసే రేషన్ బియ్యం తూకంలో తేడాలు వస్తున్నాయని డీలర్లు ఆరోపిస్తున్నారు. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం జనగామ జిల్లాలో తొలిసారిగా ఈ నెల నుంచి ఈ పాస్ విధానాన్ని అమలు చేస్తోంది. ఎంఎల్‌ఎస్ పాయింట్లు ఉన్న కొడకండ్ల, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్‌లలో ఈ విధానాన్ని ప్రారంభించింది. రేషన్ బియ్యాన్ని ముందుగా గోదాముల నుంచి ఎంఎల్‌ఎస్ పాయింట్లకు పంపిణీ చేస్తారు. అక్కడి నుంచి వాటి పరిధిలోని గ్రామాల్లో చౌకధరల దుకాణాలకు డీలర్లకు కేటాయించిన పరిమాణంలో బియ్యం అందజేస్తారు. చౌక దుకాణాల్లో బియ్యం పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం రెండేళ్ల క్రితం లబ్ధిదారుల చరవాణికి ఓటీపీ పంపించే విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంలో ఆశించిన మేర ఫలితం లేకపోవడంతో ఏడాది క్రితం లబ్ధిదారుల కుటుంబ సభ్యుల్లో ఒకరు వేలిముద్ర వేస్తేనే బియ్యం అందించే విధానాన్ని ప్రారంభించింది. అనంతరం అధికారుల తనిఖీల్లో చౌక ధరల దుకాణాల్లో బియ్యం నిల్వల్లో తేడాలను గుర్తించి డీలర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో.. తమ తప్పు లేదని, ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి వచ్చే బస్తాల తూకంలోనే తేడా ఉంటోందని వారు అధికారులకు విన్నవించారు. వారు పట్టించుకోక పోవడంతో డీలర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఎంఎల్‌ఎస్ పాయింట్ల వద్ద డీలర్ల సమక్షంలోనే బియ్యం బస్తాలను తూకం వేసి దుకాణాలకు చేరవేయాలని న్యాయస్థానం ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ఈ నెల నుంచి జిల్లాలోని గోదాముల్లో ఈ-పాస్ విధానాన్ని ప్రారంభించారు. దీంతో ఎంఎల్‌ఎస్ పాయింట్ల వద్ద డీలర్లు తమకు కేటాయించిన బియ్యం తూకాన్ని సరిచూసుకుంటారు. వేలిముద్ర వేసిన తర్వాత బియ్యాన్ని వాహనాల్లో దుకాణాలకు తరలిస్తారు. దీంతో.. ఇకపై డీలర్లు తమకు బియ్యంలో తరుగు వచ్చిందంటూ లబ్ధిదారులకు అందించే బియ్యంలో కోత పెట్టడం జరగదని, సరైన తూకంతో పంపిణీ చేస్తారని, అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈపాస్ విధానం హర్షణీయమేనని, దీంతో తమ శ్రమ పెరగడమే కాక గ్రామాలకు బియ్యం సరఫరా చేయడంలో ఆలస్యం జరుగుతుందని గోదాముల్లో పని చేసే హమాలీలు వాపోతున్నారు. గతంలో బియ్యం బస్తాలను నేరుగా లారీలో ఎక్కించి చౌకధరల దుకాణాలకు పంపించే వాళ్లమన్నారు. కొత్త విధానంలో ముందుగా బియ్యం బస్తాలను తూకం యంత్రంపైకి చేర్చాలని, తిరిగి వాటిని లారీల్లోకి చేర్చాల్సి వస్తుందన్నారు. యంత్రంపై కేవలం 50 క్వింటాళ్ల బరువును మాత్రమే తూకం వేసే వీలుండటంతో 150 క్వింటాళ్ల బియ్యాన్ని మూడు విడతల్లో తూకం వేయాల్సి వస్తుందన్నారు. తమ శ్రమకు అనుగుణంగా ప్రభుత్వం వేతనాలివ్వాలని కోరుతున్నారు.

# నట్టేట ముంచేలా.. నెట్టింట మోసాలు



ఖమ్మం :సత్తుపల్లికి చెందిన ఓ న్యాయవాది క్రెడిట్ కార్డుకు దరఖాస్తు చేశారు. ఆ బ్యాంకు నుంచే ఫోన్ చేసినట్లు సైబర్ నేరగాళ్లు నమ్మబలికి అతడి వివరాలు సేకరించారు. వెంటనే న్యాయవాది బ్యాంకు ఖాతా నుంచి రూ.75వేలు కాజేశారు. బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఆగమేఘాలపై స్పందించిన పోలీసులు సదరు బ్యాంకు సిబ్బందితో మాట్లాడి నేరగాళ్లు ఆ డబ్బులు డ్రా చేసుకోకుండా నివారించగలిగారు. లింకులను క్లిక్ చేసి సినిమాలకు రేటింగ్ ఇస్తే రూ.వేలు చెల్లిస్తామంటూ పెనుబల్లి మండలం వీఎం బంజరలో ఓ ప్రభుత్వ ఉద్యోగి సెల్‌ఫోన్‌కు సందేశాలు వచ్చాయి. నిజమని నమ్మిన ఉద్యోగి లింకులను ఓపెన్ చేశారు. అతడి బ్యాంకు ఖాతా నుంచి విడతల వారీగా రూ.50లక్షల వరకు సైబర్ నేరగాళ్లు కాజేశారు. ఇది తెలిసి లబోదిబోమంటూ బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. ప్రతి పది మందిలో ఎనిమిది మంది తమ సెల్‌ఫోన్లలో అంతర్జాలాన్ని వినియోగిస్తున్నారు. కావాల్సిన వస్తువులు కొనటం, నచ్చిన సినిమాలు చూడటం, ఇతర పనులు చక్కబెట్టుకునే క్రమంలో సైబర్ నేరగాళ్లకు చిక్కుతున్నారు. తేరుకునేలోపే బ్యాంకు ఖాతాల్లో సొమ్ము మాయమవుతుండటంతో నిశ్చేష్టులవుతున్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి తప్పుడు చిరునామాలు, బ్యాంకు ఖాతాలతో సైబర్ నేరగాళ్లు విసిరే వలకు అమాయకులు చిక్కుకుని ఆర్థికంగా నష్టపోతున్నారు. నేరస్థులను పట్టుకునే ఆధారాలు సులువుగా దొరకవు. ఒకవేళ వారి ఆచూకీ లభ్యమైనా సొత్తును స్వాధీనపరచుకోవటం పోలీసులకూ అసాధ్యం. సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే కీలకమని పోలీసులు చెబుతున్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 నంబర్‌కు లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తే కాసింతైనా ఉపశమనం దొరకవచ్చునని అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది జనవరిలోనే ఉభయ జిల్లాల నుంచి రూ.75లక్షల వరకు సైబర్ నేరస్థులు కొల్లగొట్టారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం సైబర్ నేరాలు జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. వీటిపై దృష్టి సారించిన రాష్ట్ర పోలీసు శాఖ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఇతర రాష్ట్రాలు, కేంద్ర దర్యాప్తు సంస్థల సమన్వయంతో పనిచేసేలా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. బాధితుల్లో సుమారు 70 శాతం మంది ఉన్నత విద్యావంతులేనని గణాంకాలు వెల్లడిస్తుండటం కొసమెరుపు.

# లక్ష్యం.. ఐదు లక్షల మొక్కలు

## - వచ్చే హరితహారానికి అటవీ శాఖ నర్సరీల్లో పెంపకం

సంగారెడ్డి :అడవులు అంతరించి పోతుండటంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటడంతోపాటు సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తోంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అటవీశాఖ నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేస్తోంది. మొక్కలు చక్కగా ఎదిగేలా ప్రత్యేకంగా జీవా మృతం అందిస్తున్నారు. జిల్లాలో ఆ శాఖ ఆధ్వర్యంలో ఐదు నర్సరీలు ఉన్నాయి. సంగారెడ్డి, జహీరాబాద్‌లో రెండు చొప్పున ఉండగా నారాయణఖేడ్‌లో ఒకటి ఉంది. ఆయా నర్సరీల్లో జూన్‌లో నాటేందుకు వీలుగా మొక్కల్ని సిద్ధం చేస్తున్నారు. ఐదు లక్షల మొక్కల్ని పెంచుతున్నారు. ఆవుపేడ, గోమూత్రం, శనగపిండి, నల్లబెల్లం, పుట్టమన్ను, వేపపిండి, డీఏపీని తగు మోతాదులో నీటిలో కలిపి జీవామృతాన్ని తయారుచేస్తున్నారు. డ్రమ్ములో కలిపి



తయారుచేసిన జీవామృతాన్ని చిన్నచిన్న డబ్బాల్లో పోసుకుని ప్రతి మొక్కకూ అందిస్తున్నారు. దీనివల్ల మొక్కలు ఎదుగుదల బాగా ఉండటంతోపాటు రోగాలు కూడా దరిచేరవని అధికారులు చెబుతున్నారు.

# నత్తనడకన ఉపాధిహామీ

పెద్దపల్లి :జిల్లాలో జాతీయ ఉపాధిహామీ పథకంలో మంజూరైన సిమెంటు రహదారుల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. సకాలంలో బిల్లులు రాకపోవడంతో పనులు చేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఏక కాలంలో పనులు ప్రారంభించడంతో యంత్రాలు, కూలీల కొరత సమస్య తలెత్తుతోంది. వివిధ కారణాలతో కొన్ని చోట్ల పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఈ నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా మిగిలిన పక్షం రోజుల్లో పనుల ప్రగతిపై ఆందోళన నెలకొంది. గడువులోగా చేయని పనులకు సంబంధించి వచ్చే ఏడాది కోటాలో అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధుల సహకారంతో అధికారులు గ్రామాల వారీగా పనుల ప్రగతిపై సమీక్షిస్తున్నారు. లోపాలను అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నారు. హడావిడిగా పనులు చేస్తుండటంతో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.40.34 కోట్లు మంజూరయ్యాయి. జిల్లావ్యాప్తంగా 729 పనుల్లో ఇప్పటివరకు 247 చోట్ల పూర్తయ్యాయి. 232 పనులు ప్రగతిలో ఉండగా 250 చోట్ల ప్రారంభించలేదు. అన్ని మండలాల్లో ఒకేసారి పనులు మొదలవడంతో యంత్రాలు, మేస్త్రీలు, కూలీల సమస్య ఏర్పడింది. ముత్తారంలో 68 పనులకు 8 పూర్తి కాగా 6 ప్రగతిలో ఉన్నాయి. 54 పనులకు అతీగతీ లేదు. పాలకుర్తిలో 82 పనులకు 10 పూర్తి చేశారు. 23 ప్రగతిలో ఉండగా 49 చోట్ల ప్రారంభమే కాలేదు. పెద్దపల్లిలో 79 పనులకు 38 పూర్తి చేయగా 11 చోట్ల కొనసాగుతున్నాయి. ఇంకా 30 మొదలే కాలేదు. ఓదెలలో 70 పనులకు 21 పూర్తి చేయగా 17 చోట్ల ప్రగతిలో ఉండగా 32 ప్రారంభించలేదు.



పల్లెల్లోని అంతర్గత రహదారిపై చినుకు పడితే చాలు.. నడవలేని పరిస్థితి నెలకొంటోంది. దశాబ్దాల తరబడి ప్రజలకు రాకపోకల కష్టాలు తీరడం లేదు. అంతర్గత రహదారులకు శాస్త్రీయ పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం ఉపాధిహామీలో 40 శాతం కూలీలు, 60 శాతం సామగ్రి వాటా నిష్పత్తి ఆధారంగా సిమెంటు రహదారులు నిర్మిస్తున్నారు. మార్చి నెలాఖరుతో గడువు ముగుస్తుండగా ఇప్పటికీ ప్రారంభించని పనులకు సంబంధించి నిధులపై సందిగ్ధం నెలకొంది. నిధులు వెనక్కి వెళ్లకుండా మొక్కుబడిగా పనులు చేసి ప్రగతిలో ఉన్నట్లు నివేదికలు చూపేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రహదారుల నిర్మాణం హడావిడిగా చేపడుతున్నారు. చాలా చోట్ల పనులు నాసిరకంగా దర్శనమిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో మూణ్నాళ్లకే పగుళ్ల బారిన పడుతున్నాయి. సక్రమంగా నీటి తడులు అందించడం లేదు.

# ఫలిస్తున్న చొరవ.. పాలేరుకు జలకళ

కూసుమంచి: ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం చూపిన చొరవ సత్ఫలితాలనిస్తోంది. పాలేరు జలాశయానికి సాగర్ నీటి చేరిక మెరుగుపడింది. సాగర్ ఎడమ కాలువ మొదటి జోన్ నుంచి జిల్లా అవసరాలకు రావాల్సిన స్థాయిలో గత రెండు రోజులుగా పాలేరు జలాశయానికి నీరు చేరుతోంది. సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు చూపించిన చొరవతో అవసరాల మేరకు నీరందుతోంది. కొద్దిరోజుల క్రితం ఆందోళనకరంగా ఉన్న పరిస్థితి నుంచి జిల్లా రైతులకు ఉపశమనం కలుగనుంది. ఇదే పరిస్థితి కొన్నాళ్లు కొనసాగితేనే సాగులో ఉన్న పంటలు చేతికందే అవకాశం ఉంది. పాలేరు జలాశయానికి సాగర్ నీటి చేరిక కొద్ది రోజుల క్రితం కలవరపెట్టింది. సాగర్ జలాశయం నుంచి ఎడమ కాలువకు విడుదల చేస్తున్న నీటిలో నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో నీటిని ఇబ్బడిముబ్బడిగా వినియోగించుకోవడంతో జిల్లాకు అతితక్కువగా నీటి చేరిక సాగింది. జిల్లాలో సాగులో ఉన్న పంటలకు నీరందించేందుకు 5 వేల క్యూసెక్కులకుపైగా నీటి అవసరం ఉండగా సాగర్ ఎడమ కాలువ మొదటిజోన్ నుంచి 3,500 క్యూసెక్కుల నుంచి 4 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే చేరుతుండటంతో నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. పం టలకు నీరందించే పరిస్థితి లేకపోవడంతో ప్రధానంగా సత్తుపల్లి నియోజకవర్గంలో పొలాలు బీటలు వారే పరిస్థితి ఏర్పడింది. ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రయత్నం



ఫలించిన నేపథ్యంలో పాలేరు జలాశయానికి సాగర్ జలాశయం నుంచి ఇన్‌ఫ్లో పెరిగింది. 5,612 క్యూసెక్కుల నీరు చేరాయి. అదే కొనసాగింది. అంతకు రెండు రోజుల ముందు 5 వేల క్యూసె క్కుల వరకు చేరాయి. పాలేరు జలాశయం నీటిమట్టం 15.80 అడుగు లకు పడిపోగా.. నీటిమట్టాన్ని పెంచుతూ జిల్లా అవసరాలకు సరిపడా సరఫరా చేస్తున్నారు. గత రెండు రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యం కూడా పాలేరు జలాశయంలో నీటిమట్టం పెరుగుదలకు దోహదపడుతోంది. రెండో జోన్‌కు నీటి విడుదలను 2,800 క్యూసెక్కులకు తగ్గించిన అధికారులు కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు. దీంతో జలాశయం నీటిమట్టం గణనీయంగా పెరిగింది. సాయంత్రం 6 గంటలకు 19.50 అడుగులకు చేరింది.

# పల్లెలకు అమృత్ సరోవరం



కొత్తకోట:పల్లెల్లో నీటి ఎద్దడిని తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ సరోవర్ పథకం అమలులోకి తెస్తూ నీటి వనరులను అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా కుంటలు, చెరువుల మరమ్మతులతో పాటు కొత్త నిర్మాణాలను చేపడుతున్నారు. జాతీయ ఉపాధిహామీలో వీటిని చేర్చడం వల్ల కూలీలకు ఉపాధి లభిస్తోంది. గ్రామాల్లో భూగర్భ జలాల పెంపునకు ఇవి ఎంతో దోహదపడుతుండటంతో బహుళ ప్రయోజనాలు చేకూరనున్నాయి. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా జిల్లాలో కుంటల మరమ్మతుకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులకు ఎకరా భూమి ఉంటే కొత్తగా కుంట నిర్మాణం చేయవచ్చు. వీటికి గరిష్ఠంగా రూ.10 లక్షలు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టే వీలుంటుంది. ఎలాంటి యంత్రాలు వినియోగించకుండా ఒక్కో చోట సుమారు వంద మంది కూలీలతో పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కుంటల్లో 10 వేల ఘనపు అడుగుల మేర మట్టి పూడిక తీయనున్నారు. కరకట్ట బలంగా ఉండేందుకు పూడిక తీతలో వచ్చే మట్టిని పోయాల్సి ఉంటుంది. వర్షాకాలంలో వరదనీరు కుంటల్లోకి చేరి సత్ఫలితాలిస్తాయి.˝దతాయి. పశువులు, ఇతర వన్యప్రాణులు దాహార్తి తీర్చుకునేందుకు ప్రయోజనకరంగా వీటిని తీర్చి దిద్దనున్నారు. వనపర్తి జిల్లాలోని 14 మండలాల్లో గతేడాది 75 చెరువులు, కుంటల మరమ్మతులను మిషన్ అమృత్ సరోవర్‌లో గుర్తించి పనులు కొనసాగించారు. వీటిలో 18 కొత్త చెరువుల తవ్వకం, 57 పాత చెరువుల పునరుద్ధరణ, పూడిక తొలగింపు వంటి పనులు చేపట్టారు. ఒక్కో పనికి సుమారు రూ.7 లక్షలు కేటాయించారు. వీటిలో 70 పనులకు పరిపాలనాపరమైన అనుమతులు తీసుకోగా ఇప్పటి వరకు 20 పనులు పూర్తయ్యాయి. వర్షాలు కుసిసే సమయానికి వీలైనంత త్వరగా వీటిని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. మరోవైపు ఈ ఏడాది సైతం 75 పనులు చేపట్టాల్సి ఉండగా గత ఏడాది లక్ష్యం పూర్తి కాకపోవడంతో జులై నాటికి కనీసం వంద పనులు పూర్తి చేయాలని లక్ష్యం ఉం చారు. జూరాల పరివాహక ప్రాంతంగా జిల్లాలో సాగునీటి వనరులు మెరుగ్గా ఉండడంతో రైతులు ఇందుకు ఆసక్తి చూపక పోవడం పనుల గుర్తింపు సమస్యగా మారింది. దీంతో పాత చెరువుల మరమ్మతులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. బహుళ ప్రయోజనం : రైతులకు, కూలీలకు, పశువులకు అమృత్ సరోవర్ ఎంతో మేలు చేస్తుంది.

# కదలని ప్రభుత్వ గృహాల పనులు

మహబూబాబాద్,: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు మంజూరు చేసిన రెండు పడక గదుల ఇళ్లు జిల్లాలో నిరుపేదలకు కలగానే మారింది. జిల్లా పరిధిలో ఉన్న ఐదు శాసనసభ నియోజకవర్గాల్లో 5,571 ఇళ్లు మంజూరు కాగా కేవలం 17 వందల ఇళ్లు నిర్మాణం పూర్తి యినట్లు అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరికొన్ని ఇళు పునాది, పైకప్పు స్థాయిలో నిలిచాయి. పూర్తి చేసిన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించడంలో కూడా జాప్యం జరుగుతోంది. అసంపూర్తిగా నిలిచిన ఇళ్లలో ముళ్ల పొదలు మొలిచాయి. మరికొన్ని గ్రామాల్లో స్థల సేకరణలో వివాదాలు కొనసాగుతున్నాయి. కేటాయించిన 856 ఇళ్లల్లోని నివాసితులు అరకొర సౌకర్యాలతో ఇబ్బంది పడుతున్నారు. కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలోని నిరుపేద లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న ఈ రెండు పడక గదుల ఇళ్లు పూర్తై ఏడాది అవుతోంది. 2017లో 25 మంది లబ్ధిదారులకు మంజూరు చేయగా నిర్మాణం పూర్తయ్యేసరికి నాలుగేళ్లయింది. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు కూడా పూర్తి చేశారు. విద్యుత్తు సౌకర్యం కల్పించడంలో ఆలస్యం కావడంతో లబ్ధిదారులకు వాటిని కేటాయించలేదు. దీంతో ఆలస్యమైందని సర్పంచి మాచర్ల నిర్మల తెలిపారు. గార్ల మండలం బుద్దారం గ్రామంలో 20 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. 2018లో



రూ.1.25 లక్షలతో ఐటీడీఏ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన నడుస్తున్నాయి. దీంతో ఆరు నెలల కిందట రీటెం డర్లు ఆహ్వానించారు. 20 ఇళ్లు మంజూరు కాగా 10 ఇళ్లకు స్లాబు వేశారు. మరో పది పునాదుల స్థాయిలోనే నిలిచిపోయాయి. దీంతో ఆ ఇళ్ల మధ్య చెట్లు మొలిచి అధ్వానంగా మారాయి. ప్రభుత్వం రెండు పడక గదుల గృహాలు నిర్మించి లబ్ధిదారులకు కేటాయించింది. గుత్తేదారు నిర్లక్ష్యం చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. పంపిణీ చేసి పది నెలలు దాటుతున్నా విద్యుతు సరఫరా లేదు. దోమల మోతతోపాటు చీకట్లో మగ్గాల్సి వస్తుంది.

# ఇంటి పన్ను చెల్లించేందుకు ముందుకు వస్తున్న ప్రజలు

దిలావర్‌పూర్, : దేశానికి పల్లెలు పట్టుగొమ్మలు అని గాంధీజీ తెలిపిన మాటలను నిజం చేసేలా తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెలా పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ గ్రామ ప్రగతికి బాటలు వేస్తున్నది. ఏటా ప్రతి పంచాయతీ లక్ష్యం నిర్దేశించుకొని ఆ లక్ష్యం ప్రకారం పన్ను వసూలు చేయాల్సి ఉంటుంది. నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం వందశాతం పూర్తి చేయాలి. ఇందుకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది కలిసి లక్ష్యం మేరకు కృషి చేయాల్సిందే. 2022-23 సంవత్సరానికి గాను దిలావర్‌పూర్ మండలంలో 12 గ్రామ పంచాయతీలకు గాను రూ.45,65,972 లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు, గ్రామాల్లో పారిశుధ్యం సమస్య, డ్రైనేజీల్లో చెత్త లేకుండా చేసేందుకు పంచాయతీ కార్మికులను నియమించడం, ట్రాక్టర్ ద్వారా ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడం, విద్యుత్ దీపాలు వెలిగేలా చూస్తున్నది. దీంతో గ్రామస్తులు ఇంటి పన్ను చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు. దిలావర్‌పూర్‌లో పంచాయతీ కార్యదర్శి, కారోబార్ కలిసి ఇంటింటికీ తిరుగుతూ పన్ను వసూలు చేస్తున్నారు. దిలావర్‌పూర్ మండలంలో మొత్తం 12 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో ఏడు గ్రామ పంచాయతీలు శతశాతం ఇంటి పన్ను వసూలు చేసింది. మొత్తం లక్ష్యం రూ.45,65,972 కాగా నేటి వరకు రూ.38,38,088 ఇంటి పన్ను వసూలు చేశారు. బన్సపల్లి, గుండంపల్లి, కంజర్, మాడెగాం, మాయపూర్, సముందర్‌పల్లి, సాంగ్వి గ్రామాల్లో 100 శాతం వసూళ్లు పూర్తయ్యాయి. సిర్గాపూర్ 91, న్యూలోలం 74.23, కాల్వతండా 59.55, కాల్వ 92, దిలావర్‌పూర్ 59.51 శాతం వసూలయ్యాయి. 2022-23 ఆర్థిక




సంవత్సరానికి సంబంధించి మండల వ్యాప్తంగా ఏడు గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను శతశాతం చెల్లించారు. మొత్తం 80 శాతం ఇంటి పన్ను సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల కృషితో పూర్తి చేశాం. మిగతా పది రోజుల్లో మిగిలిన గ్రామాల్లో 100 శాతం పూర్తి చేస్తాం. దీనికి గ్రామంలోని ప్రజలు సహకరిస్తున్నారు. గ్రామాల్లో పల్లె ప్రగతి పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలు ఇంటి పన్ను చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి, ప్రభుత్వం ప్రతి నెలా నిధులు మంజూరు చేయడంతో సమస్యలు లేవు. గ్రామస్తులు సహకరించడంతో శతశాతం ఇంటి పన్ను పూర్తి చేశాం. పంచాయతీ కార్యదర్శి ప్రతి రోజూ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తూ ఇంటి పన్ను వసూలు చేశాం.

# సమీకృత భవనం.. సమస్యల నిలయం



జనగామ: ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయాలను (నూతన కలెక్టరేట్) ఏర్పాటు చేసింది. జనగామలో నిర్మించిన కలెక్టరేట్ భవనాన్ని గతేడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ముఖ్యమంత్రినే మురిపించిన కలెక్టరేట్‌లో కనీస వసతులు కరవయ్యాయి. ఎక్కడైనా తాగునీటి వసతి అత్యంత కీలకం. తాగునీటి కోసం ప్రతి ఫ్లోర్‌కు ఒకటి చొప్పున నీటిశుద్ధి యంత్రాలను తెప్పించిన అధికారులు కొన్ని నెలల పాటు నిరుపయోగంగా ఉంచారు. పైపులైన్ పనులన్నీ పూర్తయి ప్రారంభించే సమయంలో.. ఏవో కారణాలతో ఈ యంత్రాలను అమర్చిన గుత్తేదారు తిరిగి తీసుకెళ్లారు. దీంతో తాగునీటి కోసం ప్రజలు, కలెక్టరేట్‌లో పనిచేసే సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు. ప్రజావాణి జరిగే రోజు ప్రజల బాధ వర్ణనాతీతం. తాగునీటి సౌకర్యం కల్పించాలని సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు. కోనోకార్పస్ చెట్లు ప్రజల ఆరోగ్యానికి హానికరం. పురపాలిక పరిధిలోని విభాగినుల వెంట ఉన్న ఈ చెట్లను కలెక్టరేట్‌లో మాత్రం ఈ చెట్లు ఏపుగా పెరుగుతున్నాయి. వీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టడం లేదు. అలాగే ప్రజలు సేద దీరేం దుకు ఎకరంన్నర స్థలంలో ఏర్పాటు చేసిన పచ్చిక మైదానంలో పిచ్చిగడ్డి గుట్టలుగా పెరిగింది. దీంతో విష కీటకాలకు నిలయంగా మారింది. దీనిపై నిర్వహణ కొరవడింది. ఏ భవనం నిర్మించాలన్నా అగ్నిమాపక వ్యవస్థ లేకపోతే అనుమతులు ఇవ్వబోమని సూచించే కలెక్టరేట్ భవనం లోనే అగ్నిమాపక వ్యవస్థ కరవైంది. కనీసం సీవో2 సిలిండర్లను కూడా బిగించని పరిస్థితి. అనుకోని ప్రమాదమేదైనా జరిగితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ప్రజలకు సంబంధించిన విలువైన దస్త్రాలు, కోట్లాది విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర సామగ్రి ఉన్నందున.. అగ్నిప్రమాదాల నివారణ పరికరాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆదర్శ పాఠశాలలు ఆహ్వానిస్తున్నాయ్!

వరంగల్:జిల్లాలోని ఆదర్శపాఠశాలలు ప్రైవేటు బడులకు దీటుగా నాణ్యమైన బోధన అందిస్తున్నాయి. ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయి. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ఇక్కడి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఏటా ఆదర్శపాఠశాలలకు ఆదరణ పెరుగుతోంది. ఆంగ్ల మాధ్యమం కూడా ఉండడంతో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరం (2023-24)లో ఆరో తరగతిలో ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీల భర్తీకి ప్రకటన వెలువడింది. జిల్లాలో 8 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. 6 నుంచి 10 వరకు తరగతులతో పాటు ఇంటర్మీడియట్ విద్య కూడా అందిస్తున్నారు. ప్రతి విద్యాలయంలో వంద మందికి ప్రవేశాలు కల్పిస్తారు. తొలినాళ్లలో విద్యార్థుల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించి లాటరీ పద్ధతిలో ఎంపిక చేసేవారు. పక్కా భవనాలు, ఇతర వసతులు లేకపోయినా నాణ్యమైన బోధనతో మంచి ఫలితాలు సాధించారు. మరో వైపు పిల్లల్లో నైపుణ్యాలను పెంచేందుకు ఇతర కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఏడేళ్లుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించి, ప్రవేశ పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. 7 నుంచి పది వరకు ఖాళీలను కూడా ఇదే తరహాలో భర్తీ చేస్తున్నారు. జనవరి 10న దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది. ఫిబ్రవరి 15 చివరి తేదీ. ఏప్రిల్ 8న హాల్ టికెట్లను విడుదల చేస్తారు. అదే నెల 16న ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఆరో తరగతిలో ప్రవేశాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇతర తరగతుల్లో ప్రవేశాలకు పరీక్ష నిర్వహిస్తారు. మే 15న ఫలితాలను విడుదల చేస్తారు. పదో




తరగతి విద్యార్థులు ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ సత్తా చాటుతున్నారు. విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికయ్యేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. ఆదర్శపాఠశాలల్లో అన్ని వసతులు కల్పించారు. పక్కా భవనాలు నిర్మించి సీసీ కెమెరాలను అమర్చారు. వివిధ క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ తర్ఫీదు ఇస్తున్నారు. వృత్తి విద్యా కోర్సుల్లో మెలకువలు నేర్పిస్తున్నారు. గతంలో ప్రవేశ పరీక్షను ఆయా పాఠశాలల పరిధిలోనే నిర్వహించే వారు. ఐదేళ్ల నుంచి జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్నారు. అన్ని తరగతుల వారికి తెలుగు, గణితం, ఆంగ్లం పాఠ్యాంశాలకు సంబంధించి 75, సామాన్య, సాంఘిక శాస్త్రాలకు సంబంధించి 25 మార్కులు ఉంటాయి. ఓసీ విద్యార్థులు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారు రూ.125 పరీక్ష రుసుము చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. ఆదర్శపాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని బచ్చన్నపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు.

# నిధులున్నా.. మీనమేషాలు!

గద్వాల : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, ఇతర కార్యక్రమాల అమలుకు, భోజనం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా వాటిని ఖర్చు చేయడంలోనూ ప్రధానోపాధ్యాయులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్నా ఇంకా రూ.లక్షలు వెచ్చించలేదు. గతంలో ఖర్చు చేయని నిధులను వచ్చే విద్యా సంవత్సరానికి వినియోగించుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఖర్చు చేయకపోతే పూర్తిగా వెనక్కి వెళ్లిపోతాయని విద్యాశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వాటి సద్వినియోగానికి, పారదర్శకతకు ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి పీఎఫ్ఎంఎస్ (పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం) తీసుకొచ్చింది. ఈమేరకు ఆర్థిక సంవత్సరాకి పూర్తిగా ఖర్చు చేయాలి. ఖర్చు చేసిన బిల్లులు అప్‌లోడ్ చేసేందుకు ఈ నెల 25వ తేదీ వరకే సంబంధిత వెబ్‌సైట్ అందుబాటులో ఉంటుంది. మరో ఆరు రోజుల్లో నిధులు వెచ్చించకపోతే జిల్లాలో దాదాపు రూ.49.54 లక్షలు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 461 ప్రభుత్వ పాఠశాలలు, 12 కస్తూర్బాలు, ఒక అర్బన్ పాఠశాల ఉంది. వీటికి సంబంధించి నిర్వహ ణ ఖర్చుల కోసం, పిల్లలకు ఆటలు ఆడించేందుకు, కరాటే విద్య కోసం, పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు రెండు విడతలుగా వంద శాతం నిధులొచ్చాయి. విద్యార్థుల సంఖ్య



ఆధారంగా 1 నుంచి 30 మంది ఉంటే రూ.10 వేలు, 31 నుంచి 100 మందికి రూ.25 వేలు, 101 నుంచి 250 ఉంటే రూ.50 వేలు, 251 నుంచి 500 మంది ఉంటే రూ.75 వేలు, 501 పైగా ఉంటే రూ.లక్ష చొప్పున జమ చేశారు. ఎమ్మార్సీ, సీఆర్సీలకు 50 శాతం నిధులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు ఖర్చు చేసిన వివరాలను ఆయా పాఠశాలలు పీఎఫ్ఎంఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి నిధులు విడుదల చేసుకోగా, ఇంకా రూ.49.54 లక్షలు ఖాతాల్లోనే ఉన్నాయి. అత్యధికంగా కస్తూర్బా, అర్బన్ పాఠశాలలోనే రూ.30.55 లక్షలు, పాఠశాలల్లో రూ.17.99 లక్షలు మూలుగుతున్నాయి.

# జాతీయ రహదారులపై ప్రయాణికుల ఇక్కట్లు

ఆదిలాబాద్: ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులపై టోల్‌ప్లాజాల వద్ద నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంటోంది. తాజాగా మందమర్రి టోల్‌ప్లాజా సిబ్బంది బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో దురుసుగా ప్రవర్తించడంతో చేయిచేసుకున్నారు. మంచిర్యాల నుంచి మందమర్రి మీదుగా మహారాష్ట్రలోని చంద్రపూర్ వరకు వెళ్లే 363 జాతీయ రహదారి విస్తరణ పనులు ఇంకా పూర్తికాకుండానే టోల్ వసూలు ప్రారంభించడం విమర్శలకు తావిస్తోంది. నిర్మల్ నుంచి మహారాష్ట్రలోని కల్యాణికి వెళ్లే 61వ జాతీయ రహదారిపై దిలావర్‌పూర్ టోల్ ప్లాజా వద్ద నిత్యం ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. రహదారి పొడవునా ఎక్కడా మౌలిక వసతుల్లేవు. పైగా నాలుగు వరుసలుగా విస్తరణకు ఇంకా టెండర్ ప్రక్రియనే ప్రారంభం కాలేదు. టోల్ నిర్వాహకుల నిర్లక్ష్యం మంత్రి



ఇంద్రకరణ్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దృష్టికి వచ్చినా పరిస్థితిలో మార్పులేదు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా పరిస్థితీ అంతే. పెన్‌గంగ నుంచి సోన్ వరకు దాదాపుగా 119 కి.మీ. విస్తరించి ఉన్న 44వ జాతీయ రహదారి నిర్వహణంతా అస్తవ్యస్తంగా ఉంది. గుడిహత్నూర్ మండలం దేవాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో ఇటీవల పంచాయతీరాజ్ ఇంజినీర్ రఫతుల్లా, ముగ్గురు కుటుంబీకులు, డ్రైవర్ మృతిచెందడం తీవ్ర విషాదానికి దారితీసింది. జాతీయ రహదారులపై రక్తమోడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదు. జాతీయ రహదారులపై వాహనాల వేగం అదుపుతప్పకుండా ఉండాలంటే ఇండియన్ రోడ్ కాంగ్రెస్(ఐఆర్సీ) నిబంధనలను తప్పకుండా పాటించాల్సి ఉంటుంది. ఉమ్మడి జిల్లా మీదుగా వెళ్లే జాతీయ రహదారులన్నీ ఈ కోవలోనివే. మధ్యలో కాస్త ఎత్తుగా ఇరువైపులా కాస్త వంపులాగా అంటే ఏటవాలుగా ఉండాలి. ఎక్కడా గుంతలు ఉండొద్దు. వర్షపునీరు నిలవొద్దు. వీటన్నింటి నిర్వహణ కోసం మంజూరవుతున్న నిధులెన్ని అనేవి లెక్క తేలడం లేదు. ఆదిలాబాద్ జిల్లా పరిధి ఇచ్చోడ, గుడిహత్నూర్, జందాపూర్, భోరజ్ సమీపంలోని వంతెనలు, సర్వీసు రోడ్ల నిర్వహణకు గతంలో మంజూరైన రూ.40 కోట్ల లెక్క తేలనేలేదు. వాటిని ఎక్కడ ఖర్చు చేశారు? చేసిన పనులేవీ అనేది ప్రజాప్రతినిధులకే తెలియడం లేదు. వీటి లెక్కతీస్తే జాతీయ రహదారులపై భద్రత – గుత్తేదారుల నిర్వాకం, టోల్‌ప్లాజాల వ్యవహారం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఇటీవల నేరడిగొండ టోల్ ప్లాజా సిబ్బంది మాజీ సైనికుడితో గొడవ పడ్డారు. అనారోగ్యంతో ఉన్న కుటుంబీకున్ని ఆసుపత్రికి తరలించే క్రమంలో టోల్‌ప్లాజా వద్ద వాహనాన్ని ఉచితమార్గం గుండా తీసుకెళ్లారు. వాహనాన్ని ఆపిన సిబ్బందికి తన గుర్తింపు కార్డు చూపించారు. మాజీ సైనికులకు ఉచితం లేదని చెప్పడంతో డబ్బులు ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. వాహనాన్ని ఫాస్టాగ్ ద్వారం మీదుగా తీసుకెళ్లాలని హెచ్చరించినట్లుగా చెప్పడంతో వాగ్వాదం జరిగింది. చివరికి వాహనాన్ని వెనక్కి పోనిచ్చి.. ఫాస్టాగ్ దారి గుండా తీసుకెళ్లాడు. ఆదిలాబాద్ గ్రామీణ మండలం జందాపూర్ ఎక్స్‌రోడ్డు దగ్గర 44వ జాతీయ రహదారి ప్రమాదాల కేంద్రంగా మారింది. వాస్తవంగా ఇక్కడ పైవంతెన నిర్మించి ఇరువైపులా సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా గుత్తేదారు పట్టించుకోలేదు. జందాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద పైవంతెన ఉన్నా ఏళ్ల నుంచి కనీసం లైట్లు అమర్చలేదు. భారీ వాహనాలు వచ్చే విషయం తెలియక ప్రమాదాలు జరుగుతున్నాయి.

# ఉపాధి కూలీలపై మరో పిడుగు

ఉపాధి కూలీలపై మరో పిడుగు పడబోతున్నది. మొన్న పని చేస్తున్న చో టు నుంచే ఫోటోలు పంపేలా ఆదేశాలు జారీ చేసి న కేంద్రం, నిన్న బడ్జెట్‌లో అరకొరగా మాత్రమే నిధులు కేటాయించగా, తాజాగా పనికి హాజరు కాని కూలీల జాబ్ కార్డులు తొలగించేందుకు సన్నద్ధమవుతోంది. ఈమేరకు ఎన్‌ఆర్‌ఎంఈజీఎస్ సి బ్బందికి ఆదేశాలు అందడంతో సక్రమంగా పనికి హాజరుకాని కూలీల వివరాలు సేకరించటంలో ని మగ్నమయ్యారు. పూర్తికాగానే జాబితాలు కేంద్రానికి పంపేందుకు సన్నాహాలు చేస్తుండగా, అందిన వెంటనే వారి నోట్లో మట్టికొట్టేందుకు కేంద్రం సి ద్ధమవుతోంది. జిల్లావ్యాప్తంగా ఒక్క రోజు కూడా ఉపాధి పనులకు హాజరుకాని వారి జాబితాలు సిద్ధం చేయగా, తరచుగా గైర్హాజరవుతున్న వారి వివరాల సేకరణలో ఈజీఎస్ సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఉపాధి కూలీల్లో ఆందోళన మొదలైంది. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే సుమారు 99వేలకు పైగా కూలీల జాబ్‌కార్డులు రద్దు కానుండగా, కేంద్ర వ్యవహార శైలిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దారిద్ర్యరేఖకు దిగువన ఉం టూ కనీస పని లభించని వారికి రోజుకు రెండు పూటలా భోజనం తినేలా 2006 ఫిబ్రవరి 2న అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కూలీలకు పని కల్పించేందుకు ఈ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభించింది. దీనిపై పలు వామపక్ష పార్టీలతో పాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూ డా కేంద్రం తీరుపై మండిపడుతుండంతో, పను ల అమలులో పలు రకాల ఆంక్షలు విధిస్తూ, నిధు లు విదుల్చుతోంది. ఉపాధి పనులపై రాష్ట్రాల ఆజమాయిషీ తగ్గిస్తూ, రెండు పూటలా పనులు చేస్తున్న చోటు నుంచే ఫోటోలు తీసి పంపాలం టూ సాఫ్ట్‌వేర్‌ను తమ ఆధీనంలోని ఎన్ఐసీ సాం కేతిక సంస్థకు అనుసంధానం చేసి కూలీలను పొ మ్మనలేక పొగబెట్టింది. జిల్లాలోని 313 గ్రామా ల్లో 2,31,313 జాబ్‌కార్డులున్న కూలీలుండగా, 1లక్ష 32వేల మందికి పైగా కూలీలు పనులకు హాజరవుతున్నారు.అనతికాలంలోనే ఈ పథకం పేద కుటుంబాల పాలిట కా మధేనువుగా మారగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు కూలీల ఉపాధికి గొడ్డలిపెట్టులా మారుతుంది. కూలీలకు ఏడాదికి వందరోజుల పని దినాలు కల్పిస్తూ, వ్యవసాయానుబంధ పనులకు కూడా ఉపయోగ పడేలా మొదలైన ఈ పథకం ద్వారా గ్రామాల్లో అనేక రకాల పనులు చే పట్టడంతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు కూడా శాశ్వత పరిష్కార మార్గాలు ల భించాయి. సుమారు 40 రకాల పనులకు పైగా చే పట్టి, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఈ పథకం బాటలు వేసింది. ప్రధానంగా రైతుల బావుల్లో పూడికతీత, పొలాల గట్లపై టేకు చెట్లు నాటడం, వాటిని రెండేళ్ల పాటు సంరక్షించడం, వ్యవసాయ బావుల వద్దకెళ్లే దారులు చేయడం, గుట్టల కింద కందకాలు తవ్వడం లాంటి ముఖ్యమైన పనులు చేపట్టారు. ఇవి సత్ఫలితాలి వ్వడంతో ఉపాధి హామీ పనులు వ్యవసాయానికి అనుబంధంగా మార్చాలంటూ రైతుల నుంచి డిమాండ్ కూడా మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతు తెలిపింది. రోజురోజుకూ ఉపాధి కూలీల నమోదు సంఖ్య పెరుగుతుండగా, అన్ని రకాల అవసరాలకు జాబ్ కార్డు తప్పనిసరైంది. దీంతో, కార్డులు తీసుకున్న వారి సంఖ్య పెరుగుతుండగా, కూలీలకు తగ్గట్టుగా నిధుల కేటాయింపు జరగడం లేదు. కొన్నాళ్లుగా కేంద్రం ఈ పథకాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నది. ఏటేటా నిధులతో పాటు పని దినాలు కూడా తగ్గిస్తున్నది. దీంతో, పేదలకు నామమాత్రంగానే పని లభిస్తుండగా, ఆపనికి తగిన వేతనం కూడా సక్రమంగా విడుదల చేయడం లేదు. దీనిపై పలు వామపక్ష పార్టీలతో పాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూ డా కేంద్రం తీరుపై మండిపడుతుండంతో, పను ల అమలులో పలు రకాల ఆంక్షలు విధిస్తూ, నిధు లు విదుల్చుతోంది. ఉపాధి పనులపై రాష్ట్రాల ఆజమాయిషీ తగ్గిస్తూ, రెండు పూటలా పనులు చేస్తున్న చోటు నుంచే ఫోటోలు తీసి పంపాలం టూ సాఫ్ట్‌వేర్‌ను తమ ఆధీనంలోని ఎన్ఐసీ సాం కేతిక సంస్థకు అనుసంధానం చేసి కూలీలను పొ మ్మనలేక



పొగబెట్టింది. జిల్లాలోని 313 గ్రామా ల్లో 2,31,313 జాబ్‌కార్డులున్న కూలీలుండగా, 1లక్ష 32వేల మందికి పైగా కూలీలు పనులకు హాజరవుతున్నారు. 99వేల పైచిలుకు మంది వివి ధ కారణాలతో పనులకు గైర్హాజరవుతుండగా, వా రిని తొలగించి నిధుల భారం తగ్గించుకునేందుకు సిద్ధమవుతుంది. కేంద్రం తీరుపై కార్మిక సంఘా లు తీవ్రంగా మండిపడుతూ, ఆందోళనలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించుకుంటున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని పేద కూలీల కోసం వామపక్షాలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కూలీల ఉపాధి దెబ్బతీసేందుకు అరకొర నిధులు విడుదల చేస్తూ, పనుల నిర్వహణపై ఆంక్షలు విధించటం సిగ్గుచేటు. రెండు పూటలా ఫోటోలు అప్‌లోడ్ చేయించడం, గతంలో మాదిరి 40 పనులు కాకుండా వాటిని 20కి కుదించటం కూడా ఉపాధి పని ఎత్తేసే కుట్రలో భాగవే. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టేందుకు కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నాం.

# అన్నదాతలకు అండగా..మహిళా సమాఖ్య

ఆదిలాబాద్ :అన్నదాతలకు అండగా నిలుస్తూ... సాగుకు అవసరమైన వ్యవసాయ ఆధునిక పరికరాలను అద్దెకు ఇచ్చేందుకు ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల్లో సీహెచ్‌సీ (కస్టమ్ హైరింగ్ సెంటర్స్)లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రారంభంలో జిల్లాకు ఒకటి, రెండు మండలాల్లో ప్రయోగాత్మకంగా వీటిని ఏర్పాటు చేశారు. అవి విజయవంతంగా నడుస్తుండటంతో తాజాగా ప్రతి మండలంలో ఒక అద్దె పరికరాల కేంద్రం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. స్త్రీనిధి, మండల సమాఖ్య తదితర వాటి ద్వారా నిధులు సమకూర్చడంతో జిల్లాల వారీగా మండల సమాఖ్యలు సంఘటితమై.. అద్దె పరికరాల కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలుస్తున్నాయి. కుమురం భీం జిల్లాలో కొన్ని సంఘాల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆ జిల్లాలోని కొన్ని మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. తాజాగా వాటికి రూ.25 లక్షల మేరకు రుణం మంజూరు చేసి, వచ్చే ఆదాయంలో నెలవారీ వాయిదాలు చెల్లించేలా చర్యలు చేపట్టారు. కూలీల కొరత నేపథ్యంలో డ్రోన్లను వినియోగించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం దృష్టి సారించింది. మందులు పిచికారీకి వీలుగా డ్రోన్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. దుక్కి నుంచి మొదలు పంట చేతికి వచ్చే వరకు సాంకేతిక, ఆధునిక పరికరాల వినియోగం పెరిగింది. గతేడాది ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాంతాల్లో చేపట్టిన డ్రోన్ల వినియోగంతో సత్ఫలితాలు రావడంతో డ్రోన్లు కొనుగోలు చేసి రైతులకు అద్దెకు ఇస్తున్నాయి. మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్, మందమర్రి, ఆదిలాబాద్ జిల్లాలో ఇంద్రవెల్లి, నిర్మల్ జిల్లాలో కుంటాల, లింబా(కె) కుమురంభీం జిల్లాలో కౌటాల సంఘం ఆధ్వర్యంలో డ్రోన్లు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాయి. దుక్కి దున్నడం మొదలు, విత్తడం, కలుపు తీయడం, పంట పండిన తర్వాత నూర్పిడి చేయడం వరకు ఉపయోగించే ట్రాక్టర్, స్ప్రేయర్లు, రోటవేటర్, నాటు వేసే యంత్రాలు, కల్టివేటర్ తదితర పరికరాలకు డిమాండ్ ఉండటంతో కొనుగోలు చేసి అద్దెకు ఇస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో గుడిహత్నూర్ మండలాన్ని పైలెట్



ప్రాజెక్టు కింద ఎంపిక చేసి పరికరాలు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచారు. ప్రయోజనకరంగా ఉండటంతో రెండో విడతలో నేరడిగొండ, బోథ్, ఉట్నూర్ మండలాలను ఎంపిక చేసి అవసరమైన పరికరాలను అందివ్వడంతో రైతులకు ఉపయోగపడుతున్నాయి. తాజాగా అన్ని మండలాలకు విస్తరించారు. కుమురం భీం జిల్లాలోని 15 మండలాల్లో తొలి విడత ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, తిర్యాణి, జైనూర్, సిర్పూరు(యు) మండల సమాఖ్యలు కొనుగోలు చేశాయి. తర్వాత వాంకిడి, కెరమెరి, పెంచికల్‌పేట, దహెగాం మండలాల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించారు. తాజాగా చింతలమానెపల్లి, రెబ్బెన, కౌటల, సిర్పూరు(టి), లింగాపూర్, బెజ్జూరు మండలాల్లో ఏర్పాటు చేస్తామని ఆయా మహిళా సమాఖ్య సంఘాలు దరఖాస్తు పెట్టుకున్నాయి. మంచిర్యాల జిల్లాలోని అన్ని మండల సమాఖ్య సంఘాలు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాయి నిర్మల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద కుబీరు, కుంటాల మండలాల్లోని మండల సమాఖ్య ఆధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా అన్ని మండలాల్లో అన్నదాతలకు అవసరమైన వ్యవసాయ పరికరాలు అద్దెకు ఇచ్చేందుకు వీలుగా సీహెచ్‌సీలను ఏర్పాటు చేశారు.

# టన్నుల కొద్దీ అక్రమాలు...



ఖమ్మం : అధికారుల పర్యవేక్షణ లేమి అక్రమార్కులకు వరంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా రోజూ వందలాది లారీల ఇసుక దర్జాగా సరిహద్దు దాటి వస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందిగామ సమీపంలోని కృష్ణానది నుంచి ఖమ్మానికి రాత్రి పూట పెద్దఎత్తున ఇసుక అక్రమంగా రవాణా అవుతోంది. అయినా గనులు, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు ఆవైపు దృష్టి సారించకపోవటం గమ నార్హం. నిత్యం వందకు పైగా లారీలు ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవా యి నుంచి బోనకల్లు, నాగులవంచ, పందిళ్లపల్లి మీదుగా ఖమ్మం చేరుతున్నాయి. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకూ ఆ మార్గంలో ఇసుకతో భారీ వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. అవి వచ్చే మార్గంలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని ముందే తెలుసుకుం టున్న అక్రమార్కులు ఆ రోజు ఆయా లారీలను వైరా మీదుగా ఖమ్మం పంపుతున్నారు. ఒకేసారి పది లారీల చొప్పున వెళ్తూ వాటి ముందు ఒక కారు, వెనుక ఒక కారు ఎస్కార్ట్‌గా వస్తుండటం విశేషం. భారీ వాహ నాలతో ఇసుక రవాణా చేసే క్రమంలో లారీ టైర్లకు పంక్చర్ పడినా.. టైర్లు పగిలిపోయినా.. క్షణాల్లో వాటిని మార్చి వేస్తున్నారు. రాత్రి సమయంలో వాహన మరమ్మతుల కోసం ఓ మొబైల్ వాహనంతో పాటు మెకానిక్‌లను ఏర్పాటు చేసుకోవటం గమనార్హం. దీంతో మరమ్మతులు గురైన వాహనాల వద్దకు తాము ఏర్పాటు చేసిన మొబైల్ వాహ నం వాలిపోయి క్షణాల్లో టైర్లను మార్చేస్తున్నారు. త్వరగా గమ్యం చేరాలన్నలక్ష్యంతో ఇసుక లోడ్‌తో ఉన్న భారీ వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తుండటంతో ఆ మార్గం గుండా వెళ్తున్న ఇతర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు లారీల యజమానులు, డ్రైవర్లు సిమెంట్, ఎరువులు, కిరాణ సరకులు రవాణా చేసే వాహనాల మాదిరిగా లారీలపై ఇసుక కన్పించకుండా టార్పాలిన్లు కప్పుతున్నారు. వాహనాల నంబర్ ప్లేట్ కనిపించకుండా నల్లటి రంగు పూయటంతో పాటు కొన్ని లారీలకు అసలు నామఫలకాలే ఉండటం లేదు. ఒక్కో లారీలో 50 నుంచి 65 టన్నుల ఇసుక రవాణా అవు తోంది. నిత్యం 100నుంచి 150 లారీల్లో తరలిస్తున్నారు. ఖమ్మంలో నాణ్యతను బట్టి టన్నుకురూ.1,000 నుంచి రూ.1,200 వరకువిక్రయిస్తున్నారు. ఈ లెక్కన రోజుకు సుమారు రూ.50 లక్షల విలువైన ఇసుక ఏపీ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లింపులు లేకుండానే ఖమ్మానికి వస్తోంది.లి లారీల్లో పెద్దఎత్తున ఇసుక అక్రమంగా తరలిస్తుండటంపై స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 65 టన్నుల సామర్థ్యమున్న భారీ వాహనాలు వెళ్తుండటంతో రహదారులు సైతం ధ్వంసమవుతున్నాయని వాపోతున్నారు.


# హైలెవల్ వంతెనల నిర్మాణంలో జాప్యం

వేములవాడ:ఏటా వర్షాకాలంలో పడుతున్న కష్టాలు తొలగించేందుకు ప్రభుత్వం హైలెవల్ వంతెనల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినా పనులు ముందుకు సాగడం లేదు. దీంతో వచ్చే వర్షాకాలంలోనూ ప్రజలకు రవాణా కష్టాలు తప్పేటట్లు లేవు. నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా పనులు అగ్రిమెంట్ దశలోనే ఉండటంతో వంతెనల నిర్మాణం ఇప్పట్లో జరిగేటట్లు కనిపించడం లేదు. వేములవాడ పట్టణానికి చుట్టు పక్కల నుంచి వచ్చే మూడు రహదారుల్లో కల్వర్టులు ఉన్నాయి. వరద పారి వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఇక్కడ హైలెవల్ వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వేములవాడ శివారులోని మల్లారం రోడ్డులో వంతెనకు రూ.3 కోట్లు, వేములవాడ శివారు శాత్రాజుపల్లి గంజివాగు వద్ద వంతెన నిర్మాణానికి రూ.3 కోట్లు, మర్రిపల్లి శివారులోని వంతెన నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో మర్రిపల్లి వద్ద వంతెన నిర్మాణ పనులకు టెండర్లు పూర్తయి అగ్రిమెంట్ కావడంతో గత ఏడాది నవంబర్ 17న స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు భూమిపూజ చేశారు.పనులు మాత్రం నేటికీ ప్రారంభం కాలేదు. అప్రోచ్ రోడ్డు పనులు మొదలైనట్లు ఇంజినీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. ఈ మూడు కల్వర్టుల వద్ద వంతెనల నిర్మాణాలు పూర్తయితే పట్టణానికి వర్షాకాలంలోనూ రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుంది. ఆధ్యాత్మిక పట్టణమైన వేములవాడ నుంచి చుట్టు పక్కల ప్రాంతాల రహదారుల్లో ఉన్న వాగులు, వంకలు ప్రతి వర్షాకాలంలో ఉద్ధృతంగా పారడంతో



రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. భారీ వర్షాలు కురిస్తే వేములవాడ పట్టణం నుంచి కొండగట్టు, వేములవాడ నుంచి మల్లారం, హన్మాజీపేట వైపు, వేములవాడ నుంచి మర్రిపల్లి, కోరుట్ల వైపు వాహనాల రాకపోకలు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. అటువైపు నుంచి వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కల్వర్టులపై హైలెవల్ వంతెనలను నిర్మించి వాహనదారుల కష్టాలు తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు దశాబ్దాల కాలంగా ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు. అయినా వంతెనలు మాత్రం పూర్తి కావడం లేదు.

# నిలిచిపోయిన ట్యాంకుబండుల నిర్మాణ పనులు



నల్గొండ : ఉమ్మడి జిల్లాలో మినీట్యాంకు బండుల నిర్మాణాల పనులు నత్త నడకన సాగుతున్నాయి. భారాస ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి రాగానే మిషన్ కాకతీయ ప్రారంభించింది. అందులో భాగంగా హైదరాబాద్ తరహాలో ప్రజలకు ఆహ్లాదం అందించడానికి నియోజవర్గ కేంద్రాల్లో మినీట్యాంకుబండుల నిర్మాణానికి 2016లో శ్రీకారం చుట్టింది. 12 నియోజకవర్గాల్లో ఒక్కో బండుకు రూ.4 కోట్ల నుంచి రూ.7.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసింది. ఏడాదిలోపు పనులు పూర్తి చేసే ఒప్పందంతో గుత్తేదారులకు పనులు అప్పగించినప్పటికి.. నేటికీ అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. నల్గొండలోని వల్లభారావు చెరువును మినీ ట్యాంకుబండుగా అభివృద్ధి పర్చేందుకు రూ.5.50 కోట్లతో పనులను ప్రారం భించారు. చెరువుకట్ట పటిష్టం చేయడంతో పాటు బతుకమ్మ ఘాటు నిర్మించారు. ఆ తర్వాత మూడేళ్ల వరకు పనులు నిలిపివేశారు. గత ఏడాది స్మీఎం కేస్మీఆర్ నల్గొండ పర్యటనతో పనుల్లో పురోగతి కన్పించింది. నీటిపారుదలశాఖ మరో రూ.1.12 కోట్లు, మున్సిపాలిటీ నిధులు రూ.2.5 కోట్లు మంజూరు చేశాయి. కానీ సకాలంలో బిల్లులు విడుదల చేయకపోవడంతో సెంట్రల్ వీధిదీపాలు, పచ్చదనం, సుందరీకరణ పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. సాగర్ నియోజవర్గంలోని నిడమనూరు నల్లచౌట చెరువు అభివృద్ధికి రూ.4 కోట్లతో శ్రీకారం చుట్టారు. పనులు మధ్యలోనే నిలిపివేశారు. చెరువు కట్ట వెడల్పు చేయడం మినహా ఇతర పనులు చేపట్టలేదు. నకిరేకల్ పట్టణంలో 6 కోట్లతో పనులు చేపట్టగా.. కట్ట వెడల్పు, బతుకమ్మ ఘాటు, వాకింగ్‌ట్రాక్ నిర్మించి మిగతా పనులను విస్మరించారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని కొండభీమనపల్లి చెరువుపై రూ.6.32 కోట్లతో చేపట్టిన పనులు అసంపూర్తిగా మిగిలాయి. విద్యుత్తు దీపాలు, బోటింగ్, చిల్డ్రన్‌పార్కు, సుందరీకరణ పను లు నిలిచిపోయాయి. పశువులకు అవాసంగా మారింది. మిర్యాలగూడలో ఇప్పటి వరకు బతుకమ్మ ఘాటు పనులు మాత్రమే పూర్తి చేశారు. హుజూర్‌నగర్ మినీట్యాంకుబండు పనులు నత్తను తలపిస్తున్నాయి. రూ.5.95 కోట్లు మంజూరు చేయగా.. ఇప్పటి వరకు రూ.1.82 కోట్ల పనులు పూర్తి చేశారు. సుందరీకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. సూర్యాపేట మినీట్యాంకుబండ్ నిర్మాణసుందరీకరణలో భాగంగా చేపట్టాల్సిన పచ్చదనం పనులు మిగిలిపోయాయి. తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో మోత్కూరు మినీట్యాంకుబండ్‌కు రూ.4 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ నిధులు సరిపోకపోవడంతో పనులు నిలిచిపోయాయి. పెండింగ్ పనుల కోసం మరోసారి రూ.1.70 కోట్ల ప్రతిపాదనలు పంపించారు. ఇంకా మంజూరుకు నోచుకోలేదు. కోదా డలో పెద్ద చెరువును మినీట్యాంకుబండుగా అభివృద్ధిచేసేందుకు ఏడేళ్ల కింద రూ.4.5 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయగా.. గుత్తేదారుడు మాత్రం కేవలం కట్ట వెడల్పు చేసి మిగతా పనులన్నీ మధ్యలోనే వదిలేశాడు.

# పనులు కాకముందే పన్ను వసూలు..


ఆసిఫాబాద్:నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు పూర్తి కాకున్నా మంచిర్యాల– కుమురం భీం జిల్లాల ప్రయాణికుల నుంచి ముక్కు పిండి టోల్ వసూలు చేస్తున్నారు. మూడు మాసాలుగా వాహనదార్ల జేబుల నుంచి రూ.లక్షలు ఖర్చవుతున్నాయి. కనీసం మంచిర్యాల బైపాస్ రహదారి సైతం ప్రజలకు అందుబాటులోకి రాలేదు. రెండు జిల్లాల్లో ఏ గ్రామం, మండల కేంద్రంలో వీయూపీలు పూర్తి కాలేదు. ప్రయాణ ప్రాంగణాలు ఎక్కడా నిర్మించకపోవడంతో ప్రజలు, ఎండల్లోనే నిరీక్షించాల్సి వస్తోంది.మంచిర్యాల పట్టణం నుంచి రేపల్లేవాడ వరకు 42 కిలోమీటర్లు, అక్కడి నుంచి ఆసిఫాబాద్ జిల్లా మీదుగా వాంకిడి మండలం గోయగాం వరకు 52 కిలోమీటర్ల మొత్తం 94 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి పనులు కొనసాగుతున్నాయి. ఇందులో మంచిర్యాల జిల్లాలో రహదారుల పక్కనున్న గ్రామాలు, మండల కేంద్రాల్లో వీయూపీలు ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి. కుమురం భీం జిల్లాలో చాలాచోట్ల మొరం, బూడిద చదును చేసే పనులు కొనసాగుతున్నాయి. గత జనవరి నెలలో మందమర్రి వద్ద టోల్ ప్లాజా ఏర్పాటు చేసి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారు. పనులు అసంపూర్తిగా ఉన్నప్పటికీ డబ్బులు ఎలా తీసుకుంటారని ప్రజలు ఆందోళనలు చేసినా, గుత్తేదారు వెనక్కి తగ్గలేదు. ఆసిఫాబాద్ డిపో నుంచి 12 బస్సులు మూడు ట్రిప్పుల చొప్పున 36 సార్లు నిత్యం మంచిర్యాలకు వెళ్లి వస్తుంటాయి. 1500 నుంచి 2000 మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. మంచిర్యాల



నుంచి కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌కు 13 బస్సులు మూడు ట్రిప్పుల చొప్పున 39 సార్లు వస్తాయి. ఇందులో 4000 నుంచి 4500 మంది ప్రయాణిస్తారు. నిత్యం 75 సార్లు ఆర్టీసీ బస్సు టోల్ కట్టాల్సిందే. ప్రస్తుతం ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.10 టోల్ రుసుం తీసుకుంటున్నారు. సగటున నిత్యం ఈ మార్గంలో 6 వేల మంది ప్రయాణించినా నిత్యం రూ.60 వేలు నెలకు రూ.18 లక్షలు చెల్లిస్తున్నట్లే. బస్‌కు టోల్ రుసుం ఒకరోజుకు రెండు వైపులా వచ్చి వెళ్లడానికి రూ.175, నెల పాస్ అయితే రూ.3900 తీసుకుంటున్నారు. బస్సులన్నింటికీ నెలవారీ పాసు తీసుకుంటే ఆర్టీసీ కేవలం 2.88 లక్షలు టోల్ చెల్లిస్తే సరిపోతుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం టికెట్ల లెక్కల ప్రకారం రూ.18 లక్షలు చెల్లించాల్సి వస్తోందని, అసంపూర్తి పనులతో అవస్థలు పడుతూనే, టోల్ కట్టాల్సి రావడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని తగ్గించాలని కోరుతున్నారు.

# జూనియర్ కళాశాలల్లో పనిచేయని ఆర్వో ప్లాంట్లు

కొత్తగూడ: జిల్లాలోని పది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన జలశుద్ధి యంత్ర పరికరాల (ఆర్‌వో) ప్లాంట్లు నాలుగేళ్లుగా నిరుపయోగంగా మారాయి. పదిలో ఏడు పూర్తిగా పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ పథకం తాగునీటిపై ఆధారపడుతున్నా వాటి పైపు లైను దెబ్బతిన్నప్పుడు కలుషిత నీరు రావడంతో విద్యార్థులు మరింతగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. కొంతమంది ఇంటి నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నారు. కనీసం వేసవి సెలవులోనైనా బాగు చేయించాలని కోరుతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆరేళ్ల కిందట విద్యార్థులకు స్వచ్ఛమైన నీరందించేందుకు ఒక్కొక్కటి రూ.రెండు లక్షల వ్యయంతో ఆర్వో ప్లాంట్లను నెలకొల్పారు. రెండేళ్లపాటు పనిచేసిన తరువాత క్రమేణా మొరాయించడం ప్రారంభించాయి. మరమ్మతులకు నోచుకోక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. మిషన్ భగీరథ పైపులైన్లు కొన్ని ప్రాంతాల్లో పగులుతుండటంతో కొన్ని సందర్భాల్లో కలుషిత నీరు సరఫరా అవుతోంది. దీంతో విద్యార్థులు కళాశాలల్లో ఆ నీటిని తాగేందుకు విముఖత చూపుతున్నారు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు మినరల్ వాటర్ క్యాన్లు తెప్పిస్తున్నారు. గార్ల, మర్రిపెడ, తొర్రూరు, కేసముద్రం, నెల్లికుదురు, గూడూరులో ఆర్‌వో ప్లాంట్లు మరమ్మతుకు గురయ్యాయి. వెంటనే పనులు చేయించాలి. లి



మహబూబాబాద్ బాలికల జూనియర్ కళాశాల, కొత్తగూడ, బయ్యారం కళాశాలల్లో ఆర్‌వో ప్లాంట్లు పని చేస్తున్నాయి. నాణ్యమైన తాగునీటి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంటు నాలుగేళ్లుగా మరమ్మతుకు నోచుకోవడం లేదు. వేసవి కాలం కావడంతో మరింత ఇబ్బందులకు గురవుతున్నాం. జిల్లా అధికారులు స్పందించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంట్లలో ఎక్కువ శాతం పనిచేయనట్లు దృష్టికి వచ్చింది. మరమ్మతు పనుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల నిర్వహణ అధికారులకు ప్రతిపాదనలు పంపాం. ఆమోదం రాగానే మరమ్మతు పనులను నిర్వహిస్తాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు భగీరథ నీరును సరఫరా చేస్తున్నారు.

# యథేచ్ఛగా కలప అక్రమ తరలింపు



బోథ్:ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి మొక్కల పెంపకానికి ప్రాధాన్యమిస్తుంటే అటవీ సంపదను కాపాడటంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమవుతున్నారు. స్మగ్లర్లు కొంతకాలం కలప రవాణాను ఆపేసినట్లు నమ్మించారు. మళ్లీ ఇటీవల కలపను తరలిస్తూ పలుమార్లు పట్టుబడ్డారు. జిల్లాలోని ఆయా మండలాల్లో పట్టుబ డ్డ కలప రవాణాపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా, దీని వెనుక కొందరు అధికారుల హస్తం ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా భారీ ఎత్తున మొక్కలు నాటుతోంది. స్మగ్లర్లు అడవిలోకి రాకుండా అధికారులు గస్తీ కాస్తున్నారు. అయినా వారు కలప మాయం చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అటవీ అధికారులు స్మగ్లింగ్ నివారణకు అన్ని చర్యలు చేపడుతూనే ఉన్నామంటున్నారు. కానీ స్మగ్లర్లు మాత్రం తమ పని తాము చేసుకుంటూనే ఉన్నారు. అటవీ సంపదను సంరక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. స్మగ్లర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పుడు, దాడులకు భయపడి పట్టుకోలేకపోతున్నాం. విధులపట్ల అలసత్వం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బంది స్థానికంగా విధులు నిర్వహించేలా ప్రణాళికతో పర్యవేక్షిస్తున్నాం. ఇటీవల నేరడిగొండ మండలం బోరిగాం శివారు అటవీ ప్రాంతం నుంచి 2 వాహనాల్లో రూ.2 లక్షల విలువ చేసే కలపను స్మగ్లర్లు హైదరాబాద్ వైపు తరలిస్తున్నట్లు సమాచారం అందింది. సిబ్బంది మాటువేసి వాహనాలతో పాటు స్మగ్లర్లను పట్టుకున్నారు. గొడ్డలి వేటుపడి ఉన్న టేకు వృక్షం బోరిగాం శివారు అటవీ ప్రాంతంలోనిది.

# ప్రకృతి సోయగం.. అటవీ అందాలు..

రమణీయమైన ప్రకృతి అందాలకు నెలవు పెంచికల్‌పేట్ అడువులు.. ఎత్తైన కొండలు, గలగల పారే ప్రాణాహిత, పెద్దవాగులు ఓ వైపు.. పచ్చని అడువులు, పక్షుల కిలకిల రాగాలు, సెలయేటి శబ్దాలు, జాలువారుతున్న జలపాతాలు, జీవ వైవిధ్యమైన అడవులు మరో వైపు.. వెరసి ప్రకృతి ప్రేమికులను ఆకర్షిస్తున్నాయి. ప్రకృతి అందాలను చూడటానికి ఇక్కడి వచ్చే వారిని ఇట్టే కట్టిపడేస్తున్నాయి. ఈ ప్రదేశాన్ని చూసేందుకు వచ్చే పర్యాటకులు మంత్రముగ్ధులు అవుతున్నారు. ఈ ప్రాంతంలోని ప్రకృతి అందాలు పర్యాటలను ఆకట్టుకోవడంతో ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. అంతరించిపోతున్న పొడుగు ముక్కు రాబంధులను పాలరాపు గుట్ట వద్ద గుర్తించి వాటి సంతతి అభివృద్ధికి అధికారులు కృషి చేస్తున్నారు. అధి కారులు చేపట్టిన కృషితో వాటి సంతతి ప్రస్తుతం 30కి చేరింది. రాపుగుట్ట వద్ద రాబంధులకు ఆవా సం అనుకూలంగా ఉండటంతో ఇటీవలే అరుదైన హిమాలియన్ గ్రాఫీన్ రాబంధు, రూఫోస్‌బిల్డ్ ఈగల్‌లను అధికారులు గుర్తించారు. పెంచికల్‌పేట్ మండల కేంద్రానికి ఆరు కిలో మీటర్ల దూరంలో సిద్దేశ్వర గుట్టలు ఉన్నాయి. ఈ గుట్టల్లో శివలింగం, ఆంజనేయస్వామి విగ్రహాలు ఉండగా గుట్టలో ఏడు సొరంగ మార్గాలు,



గుహలు ఉన్నాయి. గుట్టల పరిసర ప్రాంతాల్లో జాలువారే జలపాతాలు పర్యాటకులను అబ్బురపరుస్తున్నాయి. పెంచికల్‌పేట్ మండలం నుంచి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో కొండపల్లి అటవీ ప్రాంతంలో ఆరున్నర కోట్ల సంవత్సరాల వృక్షశిలాజాలను అధికారులు గుర్తించారు. సుమారు 20ఎకరాల విస్తీర్ణంలో 9 నుంచి 25 అడుగుల పొడుకలిగిన వివిధ రకాల వృక్షశిలాజాలు ఉన్నాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**